# కరీంనగర్ వార్త

శుక్రవారం 3, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


ఇకపై ప్రతీ రోజు 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా

## తప్పనిసరిగా సాధించాలి

**సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్**

**అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఇకపై ప్రతీ రోజూ సింగరేణి వ్యాప్తంగా 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే స్థాయిలో రవాణా తప్పనిసరిగా సాధించాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ సూచించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి ఆయన గురువారం సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జిఎంలతో ఉత్పత్తిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.




9లో...




## ఎన్నికల కమీషన్ కోర్టులో

# చైర్మన్ ఎన్నిక

మలుపులు తిరిగిన మున్సిపల్ రాజకీయం

ఎమ్మెల్యే సర్దిచెప్పినా వినని మాజీ మున్సిపల్ చైర్మన్

ఒక అడుగు ముందుకేసి ఎమ్మెల్యేపై తిరుగుబాటు

చైర్మన్ పదవికై ఆశావాహులు

2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్‌లో చైర్‌పర్సన్‌ను మార్చాలని అధికార పార్టీ కౌన్సిలర్లు తీవ్ర ప్రయాత్నాలు చేయగా కథ అడ్డం తిరగడంతో ఎన్నికల కమిషన్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక చేపట్టేవరకు ఆశావాహులు ఎదురు చూడాల్సిందే. జగిత్యాలు పురపాలక సంఘంలో గత సంవత్సరం కాలం నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి అన్ని వార్డులను అభివృద్ధిలో సమానంగా చూడడం లేదని, కౌన్సిలర్లతోని సక్యతగా లేకపోవడంతోనే కౌన్సిలర్లు చైర్మన్‌పై తిరుగుబాటు చేసినట్లు కౌన్సిలర్లే పేర్కొంటున్నారు.



## రామగిరిలో

# కామెర్ల కలకలం

2 లో..

- ఆనారోగ్యాలపాలౌతున్న ప్రజలు
- కలుషిత నీరుతోనా, పరిశ్రుభతలులేని దుకణాలతోనా..?
- నాణ్యతలులేని, కాలంచెల్లిన ఆహారంతోనా..?

రామగిరి, ఫిబ్రవరి02, ప్రభాతవార్త: మండలంలోని రెండు మూడు గ్రామాల్లో పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) భారీన పదులసంఖ్యలో ప్రజలు పడుతున్నారు. దీంతో వారు స్థానిక బేగంపేట్ ఆసుప్రతిలో చికిత్సలు నిరంతరంగా పూర్తిస్థాయిలో లేకపోవడంతో వివిధ ప్రైవేట్ ఆసుపత్రిల్లో చేరి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. గత నెల రోజులపై నుంచి సుమారుగా మండలంలోని రెండు మూడు గ్రామాల్లోంచి 50మందికిపై పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) భారీన పడి ప్రాణాలతో కొట్టు మిట్టాడినట్టు సమాచారం.



9 లో..

## ప్రమాదకరంగా మారిన

# రాచపల్లి - నాగంపేట వంతెన

### కుంగిన వంతెనపై వెళ్ళాలంటేనే జంకుతున్న జనం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** రాజ్యాలు పోయిన రాజులు మారినా రాచపల్లి తలరాత మారలేదు అన్నది ప్రస్థుత సత్యం.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనుల్లో

# వేగం పెంచాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- తహసీల్దార్‌లు, అధికారులతో సమీక్ష

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో ఇండ్లు మంజూరై ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాని డబుల్ బెడ్ రూం ఇండ్లను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.



2వ పేజీలో...

# ఆశావాహులు ఎదురు చూపులు

మొదటి పేజీ తరువాయి...

అంతేకాకుండా చైర్మన్‌పై అవిశ్వసం పెట్టాలని కౌన్సిలర్లు నిర్ణయించుకోవడంతో మొదలైన ఘర్షణ చైర్మన్‌గా శ్రవణి రాజనామ చేయడం కలెక్టర్ జి రవి అమోదించడం మున్సిపల్ చైర్మన్‌గా ప్రస్తుత వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఇంచార్జి చైర్మన్ గా భాధ్యతలు చేపట్టడం చకచకా జరిగిన విషయం అందరికి తెలిసిందే. కాగా గత మూడు సంవత్సరాల క్రితం బోగ శ్రావణి మున్సిపల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టగా,అప్పటి నుండి ఇప్పటి వరకు కౌన్సిలర్లతో సక్యత గా లేకుండా పోయిందనే వివర్శలు ఎక్కువగా ఉన్నాయి. మున్సిపల్ లో జరిగిన అనేక విషయాలలో అధికార పార్టీ కౌన్సిలర్ల అందరిని కలుపుకోని పోలేదని గ్రూపులుగా విభజించ డంతోనే సమస్యలు మొదలైనట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ గ్రూపు రాజకీయాలు ఎవరు చేసినట్లు తెలియడం లేదు కాని చైర్మన్ పదవి మాత్రం శ్రావణి మధ్యలోనే వదలి పెట్టాల్సి వచ్చింది. అంతే కాకుండా మున్సిపల్‌లో జరిగిన అనేక సంఘటనలలో కాంట్రాక్టు కార్మికుల నియామకాల్లో, కార్మికులకు డ్రెస్సులు, గ్లౌజులు, సబ్బులు, నూనె సామాగ్రి పంపిణీలో అవినీతి,అక్రమాలు జరిగినట్లు,అంతేకాకుండా మున్సిపల్ వాహనాలకు డిజీల్ సంబంధించి అవినీతి,టెంట్‌హౌజ్ బిల్లులు ఇలా అనేక విషయాలలో అంతేకాకుండా ప్రతి నెల సాదారణ సమావేశానికి తయారు చేసిన ఎజెండా కాపిని కౌన్సిలర్లుకు చెప్పకుండానే తయారు చేయడం, చూపెట్టక పోవడం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం కౌన్సిలర్ల ప్రమేయం లేకుండానే అనేక స్వంత నిర్ణయాలు తీసుకోన్నదని అధికార పార్టీకౌన్సిలర్లు పెర్కొనడం గమనార్హం. పలు విషయాలలో కొందరు కౌన్సిలర్లపై కక్ష్యసాదింపు చర్యలు చేపట్టరని పలువురు కౌన్సిలర్లు పెర్కొంటున్నారు. అధికార పార్టీ కౌన్సిలర్లే మాజీ చైర్మన్ శ్రావణి పై తిరుగుబాటు చేసి అవిశ్వాసం పెట్టాలని 27 మంది కౌన్సిలర్లు నిర్ణయించు కోని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఇట్టి విషయం తెలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సర్దిచెప్పడానికి కౌన్సిలర్లతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణిని మున్సిపల్ కార్యాలయానికి ఆహ్వానించారు.ఈ సమావేశానికి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి హాజరుకాలేదు.ఇట్టి విషయాన్ని ముందే గ్రహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి ఒక అడుగు ముందుకు వేసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేసిందని అధికార పార్టీ కౌన్సిలర్లు పేర్కొంటున్నారు.ఇట్టి విషయం అధికార బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు తెలియడంతో ఆగ్రహం




వ్యక్తం చేసినట్లు సమాచారం.బిఆర్‌ఎస్ పార్టీ అధిష్టానం శ్రావణి రాజీనామాను ఆమోదిస్తామా లేదా అని సందిగ్ధంలో ఉండగా,శ్రావణికి పద్మశాలి కులస్తులు,బిసి సంఘాల నాయకులు మద్దతు తెలిపి ర్యాలీలు తీయడంతో అదిష్టానం ఆగ్రహించి శ్రావణి రాజీనామాను ఆమోదించాలని తెలిపినట్లు తెలిసింది.శ్రావణి రాజీనామా ఆమోదంతో జగిత్యాల బిఆర్‌ఎస్ పార్టీలో ఒక్కసారి అలజడి మొదలైంది..బిఆర్‌ఎస్ పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జి.రవి శ్రావణి రాజీనామాను ఆమోదించి,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు ఇంచార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్ నియామకం కొరకు జగిత్యాల కలెక్టర్ జి రవి ఎన్నికల కమిషన్‌కు సిఫారసు చేశాడు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యత చేపట్టాలన్న ఆశావాహులు అడువాల జ్యోతి లక్ష్మణ్,సామిండ్ల వాణి శ్రీనివాస్,వల్లెపు రేణుకమొగిలిల ఆశలు కొంతవరకు నీరుకారాయి దీంతో మున్సిపల్ చైర్మన్ నియామకం ఎన్నికల కమీషన్ బంతి కోర్టులో ఉండటంతో చైర్మన్ పదవికై ఎదురుచూస్తున్న ఆశావాహులు ఇంక కొద్దినెలలు వేచిచూడాల్సిందే.అప్పటి వరకు మున్సిపల్ చైర్మన్ కావాలనుకుంటున్న అశావాహులు ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడంతో పాటు కౌన్సిలర్లును తమకు అనుకులంగా ఇప్పటినుండే దగ్గర ఉంచుకోవాల్సిందే. జగిత్యాలలో మున్సిపల్ చైర్మన్ పదవికోసం రాజకీయం అనేక మలుపులు తిరగుతున్న పట్టణ ప్రజలు ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియడం లేదని పేర్కొంటున్నారు.

### డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనుల్లో

# వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి...



గురువారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విబాగాల జిల్లా స్థాయి అధికారులు, సిరిసిల్ల, తంగళపల్లి, ముస్తాబాద్, వీర్నపల్లి, గంభీరావుపేట తహసీల్దార్‌లతో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల ప్రారంబం, వేగవంతానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గానికి 4 వేల 429 రెండు పడక గదుల ఇండ్లు మంజూరయ్యాయని ఇందులో 3 వేల 178 ఇండ్లు ఇప్పటికే పూర్తి కాగా మిగతావి వివిద దశల్లో ఉన్నాయని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఇండ్లు మంజూరైన ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంబించలేదని వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే వివిద దశల్లో ప్రగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని తెలిపారు. అబ్దిదారులను ఎంపిక చేయని గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారంలోఇజంనీరింగ్ విబాగాల అధికారులు, తహసీల్దార్‌ల ఆద్వర్యంలో గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఇంచార్జి డిఆర్‌ఓ టి శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఈఈ శ్యాం సుందర్, పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాశ్, టిఎస్‌ఈడబ్ల్యూ ఈఈ విరూపాక్ష, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, మండల తహసీల్దార్‌లు, ఏఈ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిలో కామెర్ల వ్యాధి

మొదటి పేజీ తరువాయి...

ఓ వైపు తీవ్రస్థాయిలో దోమలు ప్రబులుతుంటే అనేక మంది డెంగ్యూ, మలేరియా తదితర విషజ్వరల బారిన పడుతూ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుతున్నారు. దానికి తోడుగా చికెన్‌పాక్స్ కూడా ప్రజలను బెంబేలెత్తిస్తోందని దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని పలువురు వాపోతున్నారు. అయితే వీటిపై రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలోని ప్రభుత్వ ఆసుప్రతిలో ఈ తదితర వ్యాధులకు సంబంధించి ఒక్క వ్యాధి కూడా, ఒక్కరికి సోకినట్టు సంబంధించి వివరాలు నమోదు కాలేదని స్వయం వైధాధికారి ద్వారా తెలిసింది. అదే విధంగా ఇప్పటి వరకు పైఏ ఒక్క వ్యాధి బారిన ఒక్కరు కూడా పడినట్టు గుర్తించకపోవడం గమనర్హం. అయితే పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) కలుషిత నీరు వాడకం వల్ల ప్రబులుతుందా, లేకా మండలంలోని సెంటీనరీకాలనీ, తదితర ప్రాంతాల్లోని కొన్ని దుకణాల్లో లభించే తినుబండారాల్లో నాణ్యతలలోపంతోనా.? పరిశ్రుభతలు పాటించిన దుకణాల్లోని కాలం చెల్లిన, కల్తీ.? తినుబండరాలతో వ్యాపిస్తుందా.? అర్థం కాకపోవడంతో పలువురు ప్రజలు, స్థానిక పిఎంపీ, ఆర్ఎంపీ వైధ్యులు తలలుపట్టుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఒకటి రెండు గ్రామాల్లోని నీరును స్థానికులు.? సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ టెస్టింగ్‌కి పంపించినట్టు విశ్వసనీయ సమచారం. నీటి టెస్టుల్లో ఏం తేలిందో..? మాత్రం తెలియడం లేదు. అయితే మిగిలిన ప్రజల్లోంచి వెలువడే అనుమానం కాలంచెల్లిన, నాణ్యతలులేని ఆహారంతోనా.? సందేహంను ఎవరు పరీక్షించి తెల్లతేటం చేస్తారో అర్థంకావడంలేదు. అలాగే ఈవ్యాధి ఇలానే కొనసాగితే జిల్లా వ్యాప్తంగా ప్రభిలే అవకాశం ఉంటుందని దీంతో పలువురు ప్రజల జేబులు గుల్లకావడం జరుగుతుందని మండలంలోని పలువురు ఆందోళన చెందుతున్నారు.

### ఊరును మరిచిపోతున్న అధికారులు...
### స్థానికులు ప్రాణాలపైకి వచ్చిన పట్టించుకొని అధికారులు

తమగ్రామంలో తనతో పాటు ఊరిలో ఉన్న సుమారుగా నెలరోజులుగా వంద మందికిపైగా పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) బారిన పడ్డారని కల్వచర్ల గ్రామంకు చెందిన ఓ స్థానికుడు వాపోయాడు. తమ గ్రామంలోని ఒకేసారి ఎంతమందికి రావడంతో అనేక మంది ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని మరికొందరు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంతమందికి ఎందుకు వచ్చిందో.? ఎలావచ్చిందో.? తెలియడం లేదని, దీంతో పలువురు ప్రైయివేట్ ఆసపత్రికి వెళ్లి పరీక్షించుకొని ఆయుర్వేధిక్ వైద్యం చేయించకోవడం



జరుగుతుందన్నారు. అలాగే మరికొందరు ప్రైయివేట్ ఆసుపత్రిలకు వెళ్లి చికిత్సలు చేయించడకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పలు గ్రామాల్లో ఈవిధంగా పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) బారిన పడుతున్న కూత వేటు దేరంలో ఉన్న సంబంధిత బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు గుర్తించి అవగహనలు కల్పించకపోవడం విడ్డూరంగా ఉన్నదని, ప్రజల ప్రాణాలపై రోగాలు వచ్చినప్పుడు పట్టించుకోని వేలల్లో జీతాలు తీసుకునే వైద్యాధికారులు, ప్రభుత్వ అధికారులేందుకుని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు.? ఇప్పటికైన సంబంధిత ప్రభుత్వ అధికారుల స్పందించి తమ గ్రామంలో ప్రత్యేక వైద్యాశిబిరాలను ఏర్పాటుచేసి వైద్యం అందించాలని కోరుతున్నారు. సమాచారం చెప్పాలని ఉత్తర్వులు ఉన్నాయా...

### ఒకరికి కూడా పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) నిర్ధారణ కాలేదు.. బేగంపేట్ వైద్యాధికారి

అయితే పై పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) రామగిరి మండలంలోని ఏ..ఏ..గ్రామంలో ఎందరికి ఉన్నదో.? ఎంతమంది వచ్చినట్టు గ్రామంలోని సిబ్బంది ద్వారా తమకు తెలిసిందో.? అదే విధంగా ఈ పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) ప్రబులకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏ..గ్రామంలోనైనా అవగహణలు కల్పించారా.? అని రామగిరి మండలంలోని బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఇల్లుటం ప్రదీప్‌ను వివరణ అడుగగా మీకు సమాచారం చెప్పాలని ఉత్తర్వులు ఉన్నాయా.? అంటూ అడుగడం గమనర్హం.! ఈక్రమంలో వైద్యాధికారికి తదనంతరం ఇప్పటివరకు ఒకరికి కూడా పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) నిర్ధారణ కాలేదని, అదే విధంగా మండలంలోని ఏ గ్రామంకు చెందిన వారికి కూడా పచ్చకామెర్ల వ్యాధి (జాండీస్) వ్యాధితో బాధపడుతలేరని, ఏ..గ్రామంలో కూడా అవగహణలు కల్పించలేదని బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఇల్లుటం ప్రదీప్ తెలిపారు.

### కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో క్వాలిటి కం ట్రోల్ రూమ్ పరిశీలినలో తేలిన కొన్ని సాంకేతిక లోపాలను ఆయన స్వయంగా తెలుసుకోవడం జరిగింది. డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు డా. ప్రవీణ్ రెడ్డి డాటా ఎంటర్ చేసే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. 11 రోజుల నుండి కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తున్న వివరాలు రికార్డులు పరిశీలించారు. పేషంట్ వివరాలు, తప్పులు లేకుండా వాల్యూస్, రీడింగ్స్ కరెక్టగా క్యాంపులో పేషంట్ల యొక్క ఫొటోలు సరైన విధంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 11 రోజుల నుండి నిర్వహించిన క్యాంపులో 31,463 మందికి పరీక్షలు చేయగా 4429 మందికి రీడింగ్ గ్లాసులు కళ్లజోళ్లు క్యాంపులో ఇవ్వడం జరిగింది. 3312 గ్లాసెస్ కొరకు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆన్‌లైన్‌లో డీఈఓలు ఆర్డర్ పెట్టడం జరిగిందని తెలిపారు.

### శీతల పానీయమనుకొని పురుగుల మందు త్రాగిన విద్యార్థులు

ములుగు ఏరియా ఆసుపత్రి లో చికిత్స

**వెంకటాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

శీతల పానీయమనుకొని పురుగుల మందు త్రాగి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ సంఘటనలో ముగ్గురు విద్యార్థులు అస్వస్థ తకు గురై ములుగు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెళితే.., వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామం వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఒక విద్యార్థినీ తన వెంట తెచ్చుకున్న బాటిల్‌లోని ద్రవ పదార్థాన్ని శీతల పానీయమనుకొని ఆమెతో పాటు ముగ్గురు విద్యార్థినులు త్రాగారు. విద్యార్థులకు భోజనం పెట్టించిన ప్రధానోపాధ్యాయులు తన కార్యాలయంలో భోజనం చేస్తుండగా నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు అఖిల, అక్షరలు, ఐదవ తరగతి చదువుతున్న ఐశ్వర్యలు ఏడుస్తుండగా ప్రధానోపాధ్యాయులు వారిని ఏం జరిగిందని అడగ్గా శీతల పానీయమనుకొని బాటిల్‌లోని ద్రవ పదార్థాన్ని ముగ్గురం త్రాగామని ఏడుస్తూ తెలిపారు. వెంటనే అప్రమత్తమైన ప్రధానోపాధ్యాయులు వారిని తన ద్విచక్ర వాహనంపై ములుగు ఏరియా ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు ముగ్గురు విద్యార్థినీలకు చికిత్స జరిపిస్తున్నారు. జరిగిన విషయాన్ని హెచ్.ఎం విద్యార్థినీల తల్లిదండ్రులకు, ఎంఈఓకు తెలియపరిచారు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ ఎంఈఓ సామల శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను చూసి, డిఎంఅండ్‌హెచ్‌ఓతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేనట్లుగా వైద్యులు పేర్కొన్నట్లు ఎంఈఓ తెలిపారు.

# బిఎంఎస్ కృషితో వేతన జీవుల్లో ఆనందం

**-యాదగిరి సత్తయ్య**

రామగిరి,ఫిబ్రవరి02, ప్రభాతవార్త

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్, బిఎంఎస్ వేతన జీవుల వ్యక్తిగత పన్ను సంబందించిన చేసిన ప్రతిపదనల కేంద్రం ఆమోదించిన కేంద్ర బడ్జెట్‌తో మధ్యతరగతి వేతన జీవుల్లో ఆనందం వ్యక్తమైతుందని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్ళితే గురువారం భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఈప్రకటనలో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చేసిన ప్రకటనలో లక్షల మంది మధ్యతరగతి వేతన జీవులకు వ్యక్తిగత ప్రయోజనం కలిగేలా పన్నులో రిబేట్ పరిమితిని పెంచుతున్నట్టు ప్రకటించడంతో కార్మికుల్లోంచి ఆనందం వ్యక్తమైతుందన్నారు. రూ.7లక్షలవరకు ఆదాయం ఉన్న వారు మినహాయింపులు ఉపయోగించుకొని పన్ను చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ విధానం డిఫాల్ట్‌గా అమలులోకి రావడం జరుగుతుందన్నారు. అయితే ఈవిధానం ఎంచుకునే అవకాశం పన్ను చెల్లింపుదారులకే ఉండనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కొత్త పన్ను విధానం ప్రకారం రూ.7లక్షల ఆదాయం పన్ను చెల్లించా ల్సిన అవసరం లేదని, స్లాబుల సంఖ్య 5శాతం పన్ను తగ్గింపు మినహాయింపు కారణంగా పరిమితి రూ.3 లక్షలకు పెంపు, అదే విధంగా రూ.0..3లక్షల ఆదాయం ఉన్న వారికి ఎటు వంటి పన్నులు ఉండవని తెలిపారు. అదే విధంగా 3లక్షల నుంచి 6లక్షల ఆదాయం ఉన్నవారికి 5శాతం పన్ను ఉంటుంద న్నారు. 6లక్షల నుంచి 9లక్షల ఆదాయం ఉన్నవారికి 10శాతం ఉంటుందన్నారు.అలాగే 9 నుంచి 12లక్షల ఆదాయం ఉన్నవారికి 15శాతం, 12లక్షల నుంచి 15లక్షలకు 20శాతం, 15లక్షలపై వారికి 30శాతం పన్ను ఉంటుందని తెలిపారు. ప్రసుత్తం వార్షిక వేతనం రూ.9లక్షలు ఉన్న రూ.60 వేలు చెల్లించ డం జరుగు తుందన్నారు.



ఈ నూతన విధానంతో వార్షిక వేతనం రూ.9లక్షలు ఉన్న కార్మికులు ఇక నుంచి రూ.45 వేలు చెల్లించడం జరుగు తుంద న్నారు. అలాగే రూ.15లక్షల వార్షిక ఆదాయం గల వారు ఇంతకముందు రూ.1.87 చెల్లించ నుండగా, ఈ కొత్త విధానంతో రూ.1.5 మాత్ర మే చెల్లించడం జరుగుతందన్నారు. అదేవిధంగా భారతీయ మజ్దూర్ సంఘ్ కృషితో సింగరేణి పరిశ్రమ అభివృద్దిలో భాగంగా 23-24 ఆర్థిక సంవత్సరంకు రూ.1650 కోట్ల నిధులు కేటా యించడం జరిగిందన్నారు. ఈక్రమంలో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర ప్రభుత్వంకు, అదే జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డికి చేసిన కృషికి ప్రత్యేక కృతజ్ఞతలను బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, అదే విధంగా ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్‌లు తెలిపారు.

## ప్రజా చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి,ఫిబ్రవరి02, ప్రభాతవార్త



బీజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి మంథని నియోకవర్గంలో చేపట్టే ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం రామగిరి ండలంలోని సీనియర్ నాయకులు మూల్కూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో మూల్కూరి శ్రీనివాస్ బీజేపి నాయకులతో కలిసి ముందుగా మంథని నియోకవర్గంలో ఐదు మండలాల్లో బీజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 5వ తేది నుంచి మంథనిలోని ఐదు మండలాల్లో చంద్రుపట్ల సునీల్‌రెడ్డి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దశగా, బీజెపి ప్రభుత్వం చేస్తున్న అనేక పథకాలను వివరిస్తూ ప్రజా చైతన్య యాత్రను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ యాత్రలో రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యాలో పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు జానీబాయ్, తొట్ల రాజు, కుంట చక్రి, మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, రేణికుంట్ల విజయ్, రాచమల్ల రమేష్, తదితరులున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.



నూతనంగా ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విశ్వ కర్మ కౌశల్ సామాన్ (పిఎం వికాస్) పథకాన్ని ప్రవేశ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముత్తారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్ర పటాలకు విశ్వ కర్మ సంఘం సభ్యులు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ సంఘం అధ్యక్షులు మడపోజు వెంకట్రాజం, స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఆకోజు రమేష్‌చారి, అడవి శ్రీరాంపూర్ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు చక్రపాణి చారి, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు అమ్ము శ్రీనివాస్, నవీన్ తదితరులున్నారు.

## కౌన్సిలర్లకు ఫించన్ ఇవ్వాలి

**- జిల్లా ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త:



కార్పోరేటర్లకు మున్సిపల్ కౌన్సిలర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఫించన్ మంజూరు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసెంబ్లి బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదన పెట్టి నెలకు ఐదువేల ఫించన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్పోరేట్ స్థాయిలో కౌన్సిలర్లకు, కార్పోరేటర్లకు ఉచిత వైద్యం అందించేలా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో మున్సిపల్ విశ్రాంతి భవనం నిర్మించేందుకు బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, పురపాలక శాఖమంత్రి కెటి రామారావులు, శాసనమండలి సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## గంగపుత్రుల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల సంక్షేమా నికి ఎంతో గానో కృషి చేస్తున్నారని, గంగ పుత్రుల సంక్షే మానికి కేసీఆర్ తీసుకు వచ్చిన పథకాలు గతంలో ఏ ప్రభు త్వాలు తీసుకు రాలేవని కోరుట్ల ఎమె ల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఆనంద్‌నగర్‌లో గంగపుత్రుల కులోన్నతి సంఘ భవనానికి రూ. 5లక్షలతో ఎమె ్మలే విద్యాసాగర్‌రావు భూమిపూజ చేశారు. మున్నుందు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు దేశవేని మోహన్, కార్యదర్శి పందిరి శ్రీనివాస్, పల్లికొండ లక్ష్మీరాజం, జగ్గల నడ్పినర్సయ్య, జుంబర్తి రమేష్, దువ్వాక సత్యనారాయణ, జుంబర్తి రంజిత్, పల్లికొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ఆర్‌పీల వినతి**

పట్టణ పేదరిక మహిళల్లో ఆర్థిక స్వాలంభనకు కృషి చేస్తున్న ఆర్‌పీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నామని, అధికారులు రూపొందించిన జీఓ. 164లో కొన్ని నిబంధనల కారణంగా ఆర్‌పీలు నష్టపోతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ఆర్‌పీలు వినతిపత్రం అందజేశారు. ఆర్‌పీలకు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇస్తున్న గౌరవవేతనం రూ. 4వేలతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఆర్‌పీలకు డ్రెస్‌కోడ్, ఐడి కార్డులు మంజూరీ చేయాలని, ప్రభుత్వ ఆరోగ్య బీమా సదుపాయాన్ని కల్పించాలన్నారు.

## నేరాలు-దారుణాలు

## టీబీజీకెఎస్ ఆధ్వర్యంలో ఏఎల్‌పి జీయంకు సన్మానం

రామగిరి,ఫిబ్రవరి02, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు నూతన జనరల్ మేనేజర్‌గా కొప్పుల వెంకటేశ్వర్లను బుధవారం బాధ్యతలను స్వీకరించిన విషయం వెలిసిందే,ఈక్రమంలో గురువారం టీబీజీకెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లను కలిసి ముందుగా శుభాకాంక్షలను తెలిపారు.అనంతరం ఆయనను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఎల్‌పి ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, వివిధ నాయకులు బక్కయ్య, కాంతల కిషన్ రెడ్డి, రాజయ్య, వివి గౌడ్, నరేష్, మల్లేషం, రవి, సతీష్, అనుధీప్, తదితరులున్నారు.

## ఎల్ఒసి అందజేసిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మనోజ్‌కుమార్ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా వారు నిరుపేద కుటుంబం కావడంతో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆయనకు ఎల్ఓసిని అందజేసి మానవతను చాటుకున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే నివాసంలో ఆరు లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వెల్మ రఘుపతి రెడ్డి, బిఆర్ఎస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ముద్దం కుమార్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేని రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్‌పార్టీ యువజన అధ్యక్షులు మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని పోరుమల్ల గ్రామంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ



38వ వార్షికోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మెన్ దావ వసంత, వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, బీజేపీ నాయకులు, జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ తుల ఉమా, గ్రామసర్పంచ్ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆది శ్రీనివాస్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి భూమారెడ్డి, సర్పంచ్‌లు జగన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సురేష్, సంపత్‌కుమార్, సాగర్, మారుతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎసిడి చార్జీలు వెంటనే రద్దు చేయాలి

## సబ్‌స్టేషన్ ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా

పెగడపల్లి - ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం విధిస్తున్న ఎసిడి చార్జీలను రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు గురువారం పెగడపల్లిలో నిరసన తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రైతులతో ర్యాలీగా వెళ్లి రోడ్డు బైఠాయించి ఆందోళన చేపట్టారు. జిల్లా నాయకులు గజ్జెల స్వామి మాట్లాడుతూ ఎసిడి చార్జీలతో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. వినియోగదారుని నుండి దొడ్డి దారిన వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నా రన్నారు. 24 గంటలు వ్యవసాయానికి విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం నేరుగా రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తే ఎన్ని గంటలు విద్యుత్ ఇస్తున్నారో రైతులే తెల్చుతారన్నారు. చేసేది కొంత చెప్పేది కొండంత ఉందన్నారు. ప్రభుత్వం త్వరగా స్పందించి



విద్యుత్ ఎసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, బిసి సెల్ మండల అధ్యక్షులు సింగసాని స్వామి, నాయకులు గంధ్ర వెంకట్ రావు, కొమురయ్య, రవి, బొడ్డు రమేష్, శ్రీరామ్ అంజయ్య, సత్యనారయణ రెడ్డి, సత్తయ్య, సంతోష్, నంది రెడ్డి, నర్సయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ధర్నా సమాచారం గూర్చి తమకు ఎలాంటి సమాచారం లేదు.....**

ధర్నా కార్యక్రమం సమాచారం తమకు ఎలాంటి సమాచారం లేదని కొందరు నాయకులు తమ ఆధిపత్యం కోసం ధర్నా చేశారని పార్టీ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ ఆరోపించారు. ఆయన వెంట పార్టీ ఉపాధ్యక్షులు నంది మాల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, నాయకులు పటేల్ సత్యనారయణ రెడ్డి, మద్దెల సుధీర్, సుంకరి రవి తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## ఆరోగ్యవంత దేశ నిర్మాణం మనందరి బాధ్యత

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



ఆరోగ్యవంత దేశ నిర్మాణంలో మనందరి బాధ్యత అను అంశంపై హమ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హమ్ స్వచ్ఛందసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ మాట్లాడుతూ సహజసిద్ధంగా లభ్యమవుతున్న గాలి, నీరు, నేల, వెలుతురు వీటన్నంటినీ మనం కలుషితం చేస్తూ భావితరాల జీవనం ప్రశ్నార్థకం చేస్తున్నామని, అలాకాకుండా సహజ వనరులను పొదుపుగా వాడుకుంటూ కలుషితం చేయకుండా పరిరక్షిస్తూ ఆరోగ్యవంత దేశ నిర్మాణంలో మనమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం మనందరి బాధ్యతని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్, హమ్ స్వచ్ఛందసంస్థ సభ్యులు అనిల్‌కుమార్, అధ్యాపకులు అడిచర్ల శ్రీనివాస్, సంతోష్, శ్రావణ్, రమేష్, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రమేష్‌బాబు పరామర్శ

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిమ్మపల్లి, మామిడిపల్లి గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రమేష్ బాబు పరామర్శించారు. గురువారం మండల కేంద్రంలోని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపీటీసీ సభ్యుడు దేవరకొండ చారీల తల్లి ఇటీవల మృతి చెందగా వారిని పరామర్శించారు. వారి తల్లికి ఆత్మశాంతి చేకురాలని,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా నిమ్మపల్లి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ప్రతాపరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మామిడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సత్తయ్య ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూమితి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు,సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాం,టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు రమణారెడ్డిలు ఉన్నారు.

## మల్లన్న దేవునికి మొక్కులు చెల్లించుకున్న బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కురుమ పల్లెలోని మల్లన్న దేవాలయంలో ఒగ్గు పట్నాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం మాజీ ఎంపీటీసీ మల్లేశం ఆహ్వానం మేరకు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బొద్దుల మాట్లాడుతూ మల్లన్న దేవుడు మహిమగల దేవుడు అని ప్రజలు సుఖసంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని మల్లన్న దేవుని మొక్కుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉగ్గు పూజారులు గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కొలనూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో గురువారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలో శ్రీ కృష్ణయాదవ్ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఉత్సవాల్లో భాగంగా యాదవ కులస్తులు ప్రతి ఇంటి నుంచి పోచమ్మ తల్లికి బోనం తీసి నైవద్యం తయారు చేసి, ఊరేగింపుగా డప్పుచప్పుళ్లతో తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గ్రామంలో పండుగా వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ రాయపేట గ్రామానికి చెందిన వంగల రాజిరెడ్డి సన్ ఆఫ్ రాఘవరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వివరాల్లోకి వెళితే మృతుడు గత నెల 28 న సమీప బంధువు వివాహానికి వెళ్లి వరంగల్ జిల్లా హిమ్మత్‌నగర్ గ్రామంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు, చుట్టుపక్కల వారు చూసి 108 సహాయంతో హనుమకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారము మరణించాడు. మృతుడు భార్య సునీత ఇద్దరు కుమారులైలు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి,వార్డు సభ్యులు తదితరులు బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం నారాయ ణపల్లె గ్రామా నికి చెందిన బోయిని అంజయ్య ఇటీవల మరణించగా మృతిని ఆర్థిక పరిస్థితిని కేసీఆర్ సేవాదళం గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నరేష్ కేసీఆర్ సేవాదలం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు తెలుపగా వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నాడు. అడిగిన వెంటనే దియానందించిన లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు,ఉపాధ్యాక్షుడు నక్క కార్తీక్,కార్యదర్శి సబ్బు తిరుపతి,వీరేశం,గుర్రాల సాగర్లు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఆదిశ్రీనివాస్

కోనరావుపేట,ప్రభావార్త



కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. గురువారం ఇటీవల గ్రామానికి చెందిన యశోద శ్రీనివాస్ విధులు ముగించుకోని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ధర్మారం వద్ద ప్రమాదానికి గురై,కాలు విరిగిపోగా, శ్రీనివాస్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్‌కు మాతృవియోగం కలుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందని తల్లి మల్లవ్వ ఆత్మకు శాంతి చేకురాలనీ వేడుకున్నారు. ఆయన వెంటన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు గంగాధర్, రుక్మిణి,లక్ష్మారెడ్డి, భూమేష్, నందయ్య, రత్నాకర్,శ్రీనివాస్‌యాదవ్‌లు ఉన్నారు.

## 153 మందికి కంటి పరీక్షలు వైద్యాధికారి నిస్సి క్రిస్టినా

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి శిబిరంలో గురువారం 153 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించి ఎనిమిది మందికి రీడింగ్ అద్దాలను అందించామని ఎలిగేడు వైద్యాధికారి నిస్సి క్రిస్టినా తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాంపు డాక్టర్ స్వప్న,ఆర్ అఖిలలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# కమనీయం రమణీయం లక్ష్మి నరసింహా కళ్యాణం

## అంగరంగ వైభవంగా బీర్‌పూర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ వేడుకల బ్రహ్మోత్సవాలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం బీర్‌పూర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ వేడుకలను గురు వారం రాత్రి వైభవంగా కన్నుల పండు గగా జరిగింది. జాతర బ్రహ్మోత్స వాల సందర్భంగా రెండవ రోజు ఆలయంలో గురువారం రాత్రి వేద పండితుల ఆధ్వర్యంలో అంకురార్పణ కళ్యాణ మండపాన్ని రకరకాల పూలతో విద్యుత్ దీపాలతో శోభాయ మాయంగా తీర్చిదిద్ది శ్రీ లక్ష్మి నరసింహుని



కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిపించారు. వివిధ ప్రాంతాల నుండి నిర్మల్, అదిలా బాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్,హైదరాబాద్ నుండి ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఆంధ్ర దూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జగిత్యాల నుండి ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం అందు బాటులో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు జీవన్‌రెడ్డి లక్ష్మినరసింహ ఆలయాన్ని సంద ర్శించగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో జీవన్‌రెడ్డిని స్వాగతం పలికారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మసర్తి రమేష్ జెడ్పి సభ్యురాలు పద్మ రమేష్, గ్రామ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్ప రమేష్, సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రామచంద్ర రావు,వైస్ ఎంపిపి లక్ష్మణరావు,ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్,మాజీ చైర్మన్ గోనే ప్రదీప్ రావు, రమణారావు, కేశవులు, ఆంజనేయులు,అర్చకులు వద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్, మధుకుమార్,చిన్న సంతోష్ కుమార్, ఆలయ సిబ్బంది శనిగారపు రాజయ్య, వెంకటేష్, చెరుపూరి సుభాష్,ఎంపిటిసి మల్లీశ్వరి, తిరుపతి,జితేందర్,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు,భక్తులు,ఎస్సై అజయ్ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బుగ్గారం పట్టణ శాఖ కార్యవర్గం ఎన్నిక

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేయడం జరిగింది.నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ కార్యవర్గాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ సన్మానించారు.పట్టణ శాఖ కార్యవర్గం అధ్యక్షుడు కొడిమ్యాల రాజన్న,ఉపాధ్యాక్షులు మసర్తి నర్సయ్య,నక్క శంకర్,ప్రధాన కార్యదర్శి పోనకంటి కైలాసం,కార్యదర్శి జాబు లచ్చన్న,బీసి సెల్ అధ్యక్షులు దసర్తి పొసన్న,ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క నర్సింగ్,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హైమద్,గౌరవ అధ్యక్షులు నగునూరి రామగౌడ్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నగునూరి నర్సగౌడ్,వెంకన్న,మాదాసు రాజన్న,సిగిరి అంజిత్‌కుమార్, రాహ్మద్‌ఖాన్, జక్కుల సుధాకర్,రమేష్,వేముల నరేష్, ఎల్లేశ్వరం మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్, ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా యాస్మిన్ భాష,ఎస్పీగా ఏ.భాస్కర్ నూతనంగా



బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ గురువారం ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు గుండా జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,పట్టణ అధ్యక్షులు రంగు తిరుపతి,పెద్దూరి భరత్‌కుమార్ ఉన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా నియమకమై పదవి బాధ్యతలు చేపట్టిన యాస్మిన్ భాషాను కలెక్టర్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ మెట్‌పల్లి కమీషనర్ లేక పరిపాలన అస్థవ్యస్తంగా మారిందని ఇంచార్జి కమీషనర్ పరిపాలన నడస్తుందని మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌ని నియమించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా రెండు రోజుల తర్వాత సమస్యకు పరిష్కారం చూస్తానని జిల్లా కలెక్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు.

## జిల్లా నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన పాక్స్ చైర్మన్ల ఫోరం జిల్లా అధ్యక్షులు రాజసుమన్‌రావు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎ.భాస్కర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన పాక్స్ చైర్మన్ల ఫోరం జిల్లా అధ్యక్షులు డా.రాజసుమన్‌రావు.

## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడికి ఘనసన్మానం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందె మారుతి బాపూజీని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు అందె మారుతి బాపూజీ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలో సేవాదళ్ కమిటిలు ఏర్పాటు చేస్తానని, జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలను గెలిపించడానికి తీవ్రమైన కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. రేషన్ షాపుల్లో బియ్యం, నిత్యావసర సరుకులు కిరోసిన్, చక్కెర, పప్పులు, గోధుమలు అన్నిరకా సరుకులను కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇప్పుడు ఆధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రేషన్ షాపుల్లో నిత్యావసర సరకులను పంపిణీ చేయకుండా రద్దు చేసిందని కేవలం పురుగులతో కూడిన బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తుందని, నిత్యావసర సరుకుల ధరలను ఆకాశానికి ఎత్తిన బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను నిలువున ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర ఆర్గనైజర్ పొన న్నడ సుబ్రహ్మణ్య ప్రసాద్, ముస్తాక్ హైమద్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, ఇల్లెందుల రాజు, జబ్బర్, ఎండి షాకీల్, చెన్నూరి శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలి

### అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 35 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 7 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను గురువారం జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ

**తెలంగాణ రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన విద్య....**

ముఖ్యమంత్రి కేసిఆర్ జగిత్యాలను జిల్లాగా చేసి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పనకు నిధులు కల్పిస్తూ,సమీకృత కలెక్టరేట్ నిర్మాణం



ద్వారా ప్రజలకు పరిపాలన సౌభాగ్యం కల్పించారని అన్నారు.జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజి కేటాయించడం ద్వారా అతి త్వరలోనే పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని మాత శిశువు ఆసుపత్రిలో తల్లిబిడ్డలకు నాణ్యమైన వైద్యం అందుతుందని కొందరు అసత్య ప్రచారాలు చేసిన ప్రసవాల సంఖ్య అధికంగా పెరిగిందని వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.తెలంగాణ డయాగ్నస్టిక్స్ కేంద్రం ద్వారా 57 రకాల వైద్య సేవలు పొందవచ్చని ప్రాథమిక ఆరోగ్య సెంటర్లో రక్తం నమూనా ఇవ్వడం ద్వారా రోగాన్ని నిర్ధారించే పరిజ్ఞానం అందుబాటులో ఉందని అన్నారు.జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటి స్కాన్‌ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నామని అన్నారు.క్యాన్సర్ రోగుల కోసం క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించుకున్నామని సిబ్బంది స్వయంగా ఇంటికి వచ్చి వైద్యం అందిస్తారని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో బస్తీ దావఖాన,పల్లె దావఖానా ప్రారంభించుకున్నామని ఇంటి ముంగట్లోకి వైద్యం అందుబాటులోకి చేరుకుందని దేశంలో ఎక్కడా ఇలాంటి పథకాలు అమలు కావట్లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,పాక్స్ చైర్మన్ సందీప్‌రావు,మండల రైతు బంధు సమితీ కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్,మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

## అభివృద్ధి పనులను, కంటి వెలుగు కార్యక్రమంను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ఆరవ వార్డు అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ సంఘ భవనంలో కంటి వెలుగు కార్యక్రమంను అడిషనల్ కలెక్టర్ మంద మకరంద మున్సిపల్ కమీషనర్ డి.రాజ్‌కుమార్‌తో కలిసి గురువారం పర్యవేక్షించారు. అలాగే ఖాదీ గ్రౌండ్ లోపల నూతనంగా చేపట్టిన మార్కెట్ పనులను పర్యవేక్షించారు. అలాగే మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా శివాజీ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈమేరకు అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు జరిగే వార్డులలో మున్సిపల్ సిబ్బందిని గాని, ఆర్పిస్‌ని గాని ఇంటింటి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేయాలని కంటి వెలుగు జరిగే సెంటర్ చూయించుకునే విధంగా అవగాహన చేయాలని తెలిపారు. ఒక వృద్ధులు రాని పరిస్థితి ఉంటే వారికి వాహనం ఏర్పాటు చేసి కంటి వెలుగు చూయించుకోవడానికి తీసుకరావాలని ఆదేశించారు. ఖాదీ ప్రదేశలో నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ తొందరగా అయ్యేటట్లు చూడాలని ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బంగారుకాళ్ళ కిషోర్, ఏఈ అరుణ్, డా.అంజిత్‌రెడ్డి, డా.ఇఫ్ఫాత్, డా.చిత్రలత, ఇంచార్జి సానిటరి రత్నాకర్, ముజిబ్, డా.సందీప్, శారద, షబానా, జగన్నాథం, పాల్గొన్నారు.

## శివాలయంలో ధ్వజ స్థంభ, నవగ్రహ ప్రతిష్టాపన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని ఎర్దండి గ్రామంలోని ఎసి ్స కాలనీలో ఇటీవల పునర్నిర్మాణం చేసిన శివాలయంలో గురువారం ధ్వజస్థంభం, నవగ్రహాల ప్రతిష్టాపన చేశారు. వేదమంత్రాల మధ్య హోమం నిర్వహించి, డప్పు చప్పులతో ధ్వజస్థంభంతో పాటు నవగ్రహాల ప్రతిష్టాపన పూజారి ఓంకారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ నవగ్రహాల యొక్క విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ మహేశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఆలయ కమిటి అధ్యక్షుడు రవి మాట్లాడుతూ సంఘం నిధులతో శివాలయాన్ని నిర్మించుకొన్నామని, ప్రతి శివరాత్రి, కార్తీక పౌర్ణమి వైభవంగా జరుపుకునే పండుగల సమయంలో గ్రామాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో వస్తారాని, ఆలయ పునఃనిర్మాణానికి సహకారం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించాలని గల్ఫ్ కార్మికుల జెఎసి డిమాండ్ చేసింది. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గల్ఫ్ కార్మికుల జెఎసి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ మేరకు వారు మాట్లాడుతూ రూ.500కోట్లతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి మృతి చెందిన గల్ఫ్ కార్మికులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. గల్ఫ్ కాన్సులేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవిగౌడ్, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల అంశం అసెంబ్లీలో చర్చించాలి

### కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందించిన నరేష్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

2014 లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.తెలంగాణ బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలనే అంశాలను రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో లేవనెత్తాలని టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్షనేత మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందించారు.గత ఎనిమిదిన్నర ఏళ్లలో 1700 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్ దేశాలలో



వివిధ కారణాలతో మృతి చెందారు.ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్‌లో శవపేటికల రిజిస్టర్ సాక్ష్యం.కేటిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి.గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన కార్మికుల పునరావాసం,పునరేకీకరణ గురించి ప్రత్యేక పథకాలు ప్రవేశ పెట్టాలి. హైదరా బాద్‌లో సౌదీ అరేబియా, యూఏఈ, కూవైట్ దేశాల కాన్సు రేట్‌లు ఏర్పాటు అయ్యేలా రాష్ట్ర ప్రభు త్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలి. ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న రూ.15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు నెలకు రూ.10 వేల చొప్పున గత ఎనిమిదిన్నర ఏళ్లలో ఒక 1 లక్ష 53 వేల కోట్ల రూపాయలు తెలంగాణకు పంపించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడ్డారు.గల్ఫ్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క అన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### -ప్రతి కార్యకర్త బిజెపి గెలుపుకై కృషి చేయాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని సైనిక శక్తిలాగా ప్రతి కార్యకర్త బిజెపి గెలుపుకై కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్రకార్యదర్శి పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పట్టణంతోపాటు గ్రామాలలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని విఆర్ఎస్‌గా మార్చడం ఖాయమని అందుకే వారు టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చారాని ప్రజలు బిజెపి ఏర్పాటుకు సమ్మ తించాలని ఇందుకు కార్యకర్తలు కష్టప డాలన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేంధర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడ్డాక మిగులు ఆదాయం ఉన్న తెలంగాణను ఐదులక్షల కోట్లరూ.ల అప్పుకు మార్చారాని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్తితి ఏర్పడిందన్నారు. విద్యుత్ సంస్థలు సివిల్ సప్లై సంస్థలు అప్పుల ఊబిలో కురుకుపోయాయని లక్షల కోట్లకు పైగా ఖర్చుచేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలు ఒరిగింది ఏమి లేదని ప్రాజెక్టు కోసం చేసిన అప్పులు వాయిదాల చెల్లింపుల ద్వారా రాష్ట్రానికి చెల్లింపులు ప్రారంభం అయ్యాయని దీని ద్వారా లాభం లేదని దేశంలో మద్యం ద్వారా రూ.40000వేల కోట్లతో ప్రభుత్వం నడిపిస్తున్నారాని ఇలాంటి రాష్ట్రం దేశంలో ఉందంటే అది కెసిఆర్ పుణ్యమేనని ఎద్దేవా చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాగోష బిజెపి భరోసా యాత్రకు జిల్లా ప్రజల నుంచి మద్దతు లభించిందని ఆదే స్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పార్టీని ప్రజల వద్దకు తీసుకెళ్ళాలని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా తెలంగాణ రాష్ట్రాకి నిధులు కేటాయించిందని వివరించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు



వచ్చినా బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బూత్ కమిటిలను బలపరచాలని కమిటి ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద ప్రజల లబ్ది పథకాలను, రాష్ట్రానికి కేటాయించిన నిధులు, కరోనా సమయం నుంచి ఇంత వరకు రాష్ట్రానికి ప్రధాని మోడి ఇస్తున్న రేషన్ బియ్యం విషయాన్ని ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం లేదని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, మిధుకర్, సత్యనారాయణ, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, మోహన్, కస్తూరి సత్యం, గుంటుక సదాశివ, శ్రీధర్, జెఎన్ సునీత, మీనా, సురభి నవీన్‌కుమార్, బొడ్ల రమేష్, దొనికెల నవీన్, విజయ్, నరేష్, కార్యకర్తలు, బూత్ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు, రూ.9.60లక్షలతో మహిళ సంఘ భవన నిర్మాణానికి, రూ.3.68లక్షలతో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ స్టోర్ రూం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నానని గ్రామాలకు వచే ్చ ప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దు

### -అదనపు కలెక్టర్ మంద మకరంద

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



గ్రామాలలో చేసు ్తన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ మంద మకరంద సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంను పరిశీలించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులు, అభివృద్ధి పనులు, కంటి వెలుగు, మన ఊరు మన బడి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు సంబంధించిన ఆధార్ వివరాలను సిబ్బంది సేకరించి వారి జాబ్ కార్డులకు అనుసంధానం చేయాలన్నారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోనేలా ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఎంపిఒ తిరుపతిరావు, ఉపాధి హామీ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు, ఫిర్యాదుల పై అధికారులు సత్వరమే స్పందించాలి

**జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : ప్రజా సమస్యలు ఫిర్యాదుల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం సమీకృత కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణభివృద్ధి వ్యవసాయం, విద్యాశాఖ, వైద్య,ఆరోగ్యం,పశు సంవర్థకశాఖ, పంచాయితి రాజ్,మిషన్ భగీరథ, ఎస్సీ అభివృద్ధిశాఖ, ఎస్సి అభివృద్ధి సంక్షేమం, సెస్, రహదారుల భవనాలు,పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగాలు,ఇరిగేషన్ తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ ప్రగతి నివేదించారు.వైద్య శాఖ ఆరోగ్య శాఖ పనీతరు భాగుందని అదే సూర్తితో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు.పలు గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యల్ని సభ్యులు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ మిషన్ భగీరథ ఇంజనీర్‌లను ఆదేశించారు. జడ్పి చైర్‌పర్సన్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడు తుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో అదర్శంగా నిలుస్తుం దన్నారు. వాటి గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా ప్రతి గడపకు ప్రభుత్వ పథకాల పలాల అందేలా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో కృషి చేయాలన్నారు.శాఖ పరంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్ర మాల పురోగతిని ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేల ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. వ్యవసాయ సాంప్ర దాయ పద్ధతుల నుంచి బయట పడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపన కృషి చేయాలన్నారు. మినీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీల అందిస్తు న్నందున జిల్లా రైతులమండలలంలో చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపిపిలు, జడ్పిటిసిలతో సహా స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులు తప్పనిసరిగా సమా చారం అందించా లన్నారు. అభివృద్ధి కార్యక్రమాల



ప్రారంభోత్స వాలకు తప్పనిసరిగా ప్రోటోకాల్ ప్రకారం అహ్వానించాలన్నారు. అనంతరం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్,జడ్పి సీఈవో గౌతం రెడ్డి, జడ్పిటిసిలు, జిల్లా అదికారులు పాల్గొన్నారు




## జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో ఆల్ఫోర్స్ విద్యార్థికి బహుమతి



రామడుగు ప్రభాతవార్త: జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి ప్రదర్శన పలువురి మన్ననలు పొందింది జనవరి 27 నుండి31 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ లో నిర్వహించిన దక్షిణ బారత జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గోపాల్ రావుపేట ఆల్ఫోర్స్ విద్యార్థి ఎం సాయి వినిల్ విద్యార్థి రూపొందించిన డ్రైనేజీ క్లీనర్ ప్రత్యేకప్రశంస బహుమతి లభించింది. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి గురువారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానాలలో ప్రారంభమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర

మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం మానాలలో ఎత్తైన కొండల మధ్య వెలసిన శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహా స్వామి కళ్యాణోత్సవ జాతర గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఉదయం స్వామివారి నిత్యారాధన, క్షీరాభిషేకం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. కాగా సాయంత్రం గోధులి ముహుర్తంన శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్స వాన్ని పురస్కరించుకుని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్స వాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయ అర్చకులు ప్రత్యేకించి ఏర్పాటు చేసిన వేదికపై ప్రతిష్ఠించి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్స వాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులతో పాటు నిర్వాహకులు, సర్పంచ్ నల్లాల లక్ష్మి, నాయకులు బుచ్చన్నతో పాటు ఉప సర్పంచ్ రాజన్న పాల్గొన్నారు.

## ఎస్ఐ మహేందర్ యాదవ్ ను సన్మానించిన ఆటో యూనియన్



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో మారుతి ఆటో యూనియన్ నూతనంగా కమిటి ఎన్నిక అయిన సందర్భంగా ఆ కొత్త కమిటి సభ్యులు పొత్కపల్లి ఎస్ఐ ఏ. మహేందర్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానం చేశారు. ఆటో యూనియన్ సభ్యులకు ఎస్ఐ మహేందర్ తగిన సూచనలు తెలిపి క్రమశిక్షణ పాటించాలని అన్నారు. యూనిఫాం తప్పకుండా వేసుకుని నియమాలు పాటించాలని అసభ్యకరంగా ఏ ఆటో డ్రైవర్ ఆయన ప్రవర్తిస్తే వారిపై కఠిన శిక్షలు విధిస్తామని డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలని యూనియన్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి ఆటో యూనియన్ అధ్యక్షులు అంబాల సాంబరాజు, ఉపాధ్యక్షులు వేపురి వినోద్, కోశాధికారి, ఆనం సతీష్, రెడ్డి బాబు రావు, ఎండి హైమద్ పాషా, సతీష్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఠలేశ్వర స్వామి 32 వార్షికోత్సవం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : పట్టణంలోని గాంధీనగర్‌లో శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి దేవాలయం 32వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు,రుక్మిణి విఠలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, మహాయజ్ఞనం నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ,గడ్డం చందన,దార్నం అరుణ,మాజీ కౌన్సిలర్ పూర్ణచందర్,రాపెల్లి దేవదాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్,రాపెల్లి కళ్యాణ్, వత్తిపాక వేణుగోపాల్,శంకర్,కోమాకుల అంజనేయులు, నారాయణ, ఆనందం,రవి,అమర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు గౌరవించాలి : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పెన్షనర్లను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ -2023క్యాలెండర్లను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి నడిచిన పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు సేవలు అందిస్తూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, సంఘ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, సైఫోద్దీన్, చిలుక గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పిఏసిఎస్ సీఈవో ప్రకాష్ రెడ్డి సేవలు అమోఘం

**-- ఆయన సేవలు టిఆర్ఎస్ పార్టీకి అందించాలి**

**-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు**



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ముదిగంటి ప్రకాష్ రెడ్డి సేవలు అమోఘమని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావులు కొనియాడారు. జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ గా విధులు నిర్వహించి గురువారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా స్థానిక ఎంపీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టెస్కాబ్ కొండూరి రవీందర్ రావు పాల్గొని మాట్లాడుతూ.... ఇన్ని రోజులు అంకిత భావంతో చట్టానికి లోబడి రైతుల శ్రేయస్సు కోసం సంఘం అభివృద్ధి కోసం విధులు నిర్వహించారని, ఇప్పుడు పదవి విరమణ పొందిన తర్వాత మీ సేవలను బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కి పాటుపడాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కోరారు. గత 39 సంవత్సరాల నుండి ప్రకాష్ రెడ్డి సీఈఓగా వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి కోసం ఎనలేని సేవలం దించారని, సౌమ్యుడైన ప్రకాష్ రెడ్డి రైతుల పట్ల ఓర్పుతో వ్యవహరిస్తూ పరిసర ప్రాంతాల రైతులకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా చెందాల్సిన ఎలాంటి లబ్ధినైనా చేకూర్చి రైతు శ్రేయస్సు కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రకాష్ రెడ్డి దంపతులను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో పాటు జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, కుడా చైర్మన్ జీవి రామకృష్ణా రావు, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ స్వప్న కోటి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్, పిఎసిసి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డిసిఓ శ్రీమాల, ఇల్లందకుంట పిఏసిఎస్ సీఈవో ఆదిత్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సభ్యులు, సహకార సంఘం సిబ్బంది ప్రకాష్ రెడ్డి, కుటుంబ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు అందని ద్రాక్షేతున్న వైద్యం-రియాజ్



**రామగిరి,ఫిబ్రవరి02, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఉద్యోగులకు నిరంతరంగా అందించాల్సి న వైద్యసేవలు రోజురోజుకు అందని ద్రాక్షైతుందని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ఆరోపించారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో నిరంతరంగా సింగరేణి సంస్థలోని బొగ్గు పొరమధ్య ప్రాణాలు లేక్కా చేయకుండా ఉత్పత్తి సాధన దిశగా ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఈక్రమంలో వారికి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయన్నారు. ఈక్రమంలో వారికి మెరుగైన వైద్యసేవలను అందించడంలో సంస్థ విఫలమై తుందన్నారు. దానికి నిదర్శనమే సంస్థలో డిప్యూటి సూపర్డెంట్గా పని చేస్తున్న సమ్మయ్య అనే ఉద్యోగి ఏరియా ఆసుపత్రి నుంచి హైదరా బాద్లోని ప్రైయివేట్ ఆసుపత్రికి రెఫర్పై వెళ్లడం జరిగిందన్నారు. ఈక్రమంలో ఆ ఉద్యోగికి ఆరోగ్య పరిస్థి తులను పూర్తిస్థాయిలో తెలుసు కోవడంలో భాగంగా ఏనిమిది పరీక్షలును చేయాల్సి ఉంటుందని వారు తెలిపారన్నారు. అయితే సింగరేణి సంస్థ నాలుగు పరీక్షలకు మాత్రమే తమ ప్రైయివేట్ ఆసుపత్రికి చెల్లించడం జరుగు తుందని వైద్యులు తెలిపారన్నారు. మిగితా మొత్తంను ఉద్యోగే చెల్లించాలని అప్పట్టి వరకు కేవలం చికిత్సలను మాత్రమే కొనగించడం జరుగు తుందన్నారని తెలిపారు. సింగ రేణిలో ప్రాణాలు లేక్కచేయకుండా నిరం తరంగా పనిచేస్తున్న ఉద్యో గులకు వైద్యా సేవలు ఏవిధంగా అందని ద్రాక్షగా మారుతు న్నాయో అర్థం చేసుకోవచ్చాన్నారు. ఇప్పటికై ఉద్యోగులు సింగరేణి రెఫర్పై ప్రైయివేట్ ఆసు పత్రిలకు వేళ్తే పూర్తి స్థాయిలో చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హెచ్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు తప్పవని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ప్రకటనలో హెచ్చారించారు.

## సెల్ఫ్ అసెస్మెంట్లో విధించిన జరిమానాను రద్దు చేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలో సెల్ఫ్ అసెస్మెంట్లో భాగంగా ట్యాక్సి చెల్లించేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు కొందరికి విధించిన సెల్ఫ్ అసెస్మెంట్ ట్యాక్సి పైవిధించిన జరిమానాను రద్దు చేయాలని పలువురు బాదితులు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్కువిన్నవించారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. 2021-22 ఆర్థిక సంవత్స రంలో చొప్పదండి పట్టణంలో 170 మంది సెల్ఫ్ అసెస్మెంట్ ట్యాక్సి చెల్లించుటకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని వారిలో 91 దరఖాస్తులను చొప్పదండి మున్సిపాలిటి అధికారులను తిరస్కరించి కేవలం 12 మందికి మాత్రమే జరిమాన విధించారని వారు అవేదన చెందారు. 91 మంది దరఖాస్తులతలాగే మా దరఖాస్తులను కూడా తిరస్కరిస్తే మాకు జరిమాన పడేది కాదని ఆన్లైన్, మీసేవా చేసిన తప్పిదాల వల్ల మాకు జరిమాన పడుతుందని అన్నారు. స్పందించి దీనిని రద్దు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సెల్ఫ్ అసెస్మెంట్ట్యాక్సి బాదితులు గుండేటి శ్రీనివాస్ లావణ్య, బిజిలి సాయిలు, బొమ్మిడి లచ్చయ్యా, గజ్జెలు సాయిలు, గోక రాజేశం, కట్ల రాజవ్వ, మానుపాటి కనుకమ్మ, మావురం తిరుపతిరెడ్డి, పాలోజి వెంకటరమణ, సార్ల లచ్చయ్యా, వరాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈటేల ను విమర్శించే అర్హాత ఎమ్మెల్యేకు లేదు

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

**చొప్పదండి ప్రభాతవార్త:**



హుజురాబాద్ శాసనసభ్యులు ఈటేల రాజేందర్ను విమర్శించే అర్హాత చొప్పదండి ఎమ్మెల్యేకు లేదని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో కిసాన్ మోర్చా మండల అద్యక్షులు తోట కోటేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా మండల అద్యక్షులు పెద్ది వీరేశం, నాయకులు బత్తిని అరుణ్కుమార్, సాయిల్ల కొమురెల్లి, చెట్టిపల్లి వెంకటస్వామి, సంతోష్, కార్తిక్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ నిర్మాణానికి విరాళం

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలో నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి చొప్పదండికి చెందిన నలుమాచు మణేమ్మ, నలుమాచు ప్రభాకర్ బాగ్యలక్ష్మి దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు కీ.శే. నలుమాచు శంకరయ్య జ్ఞాపకర్థం 51116 నగదును ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాప్రతిష్టాపన మార్చి 9న ఉంటుందని మార్చి 6 నుండి 9 వరకు ప్రతిష్టాపన వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక ట్రస్టు సభ్యులు దండె లింగయ్య, దూస రాము, కటుకం భూమయ్య, దండె వెంకటేశం, మంచాల మోహన్, పాల్గొన్నారు.

## గ్రీన్ చాలెంజ్ను స్వీకరించిన ఎమ్మెల్యే కుమార్తె జాహ్నవి

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చెపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కుమార్తె జాహ్నవి స్వీకరించింది. ఈ మేరకు ఆమే జన్మదినం సందర్భంగా వారి ఇంటి ఆవరణలో జాహ్నవి దంపతులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి జన్మదినం రోజున మొక్కలు నాటితే పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని అన్నారు. చెట్లు ఉంటేనే మానవ మనుగడ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రీన్ చాలెంజ్ను స్వీకరించాలని అన్నారు.

## మోడి చిత్రపటానికి పాలాబిషేకం

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎన్టిఆర్ చౌరస్తా వద్ద విశ్వబ్రా హ్మణ, స్వర్ణ కారుల సంఘం ఆద్వ ర్యంలో ప్రధానమంత్రి మోడి చిత్రపటానికి పాలా బిషేకం చేశారు. కేంద్ర బడ్జేట్లో విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకం ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వం విశ్వ కర్మలను గుర్తించిందని కృతజ్ఞతతో పాలాబిషేకం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల స్వర్ణకార అద్యక్షులు శ్రీపాలోజు రామనూజచారి, ప్రధాన కార్యదర్శి కట్ట శివరామకృష్ణ, పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లద్నాపూర్లో కంటివెలుగు శిబిరంను ప్రారంభించిన ఎంపిపి

**రామగిరి, ఫిబ్రవరి02, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంను లద్నాపూర్ గ్రామా ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆయా శిబిరాల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపిపి ఆరేళ్లి దేవక్క గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శిబిరంను బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో సర్పంచ్ బడికెల విజయ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె పాల్గొన్న ప్రారంభించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలందరూ తమ గ్రామంలోని పంచాయితీ కార్యక్రమంలో నిర్వహించే ఈశిబిరంలో కంటికి సంబంధించిన పరీక్షలను చేయించుకొని వైద్యుల సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారధ, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, ఎంపిటీసీ, గ్రామ పంచాయితీ కార్యదర్శి పోశం, తదితర బీఆర్ఎస్ నాయకులు బడికెల శ్రీనివాస్, తదితరులున్నారు. అదే విధంగా గురువారం లద్నాపూర్ గ్రామంలో జరిగిన కంటి వెలుగు ప్రత్యేక శిబిరంలో 126మంది ప్రజలకు స్కానింగ్ టెస్ట్ నిర్వహించి, అవసరం ఉన్న 46మందికి రీడింగ్ కళ్ళద్దాల అందించడంతో పాటు 21మందిని రెఫర్ చేశారని సంబంధిత కంటివెలుగు క్యాంపు మెడికల్ అధికారిని తెలిపారు.

## ఉత్తమ అధికారి శ్రీకాంత్కు సన్మానం

**రామగిరి,ఫిబ్రవరి02, ప్రభాతవార్త**



రామగిరి మండలంలోని ఏఎల్పి గనిలో డిప్యూటి మేనేజర్గా పని చేస్తున్న కటుకూరి శ్రీకాంత్ ఉత్తమ అధికారి అవార్డును అందుకోనున్నా విషయం తెలిసింది. ఈక్రమంలో ఆయనను ఏఎల్పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం వాలువతో సన్మానించారు. వివరాల్లోకి వేళ్ళితే జనవరి 26న కొత్తగూడేంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి యజమాన్యం నుంచి ఉత్తమ అధికారిగా గుర్తించి శ్రీకాంత్కు యజమాన్యం అవార్డును అందించింది. ఈక్రమంలో ఆయనను అభినందించిన ఏఎల్పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు, రామగుండం సేఫ్టీ జీయం సాంబయ్యలు సన్మానించి, పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. సంస్థ అభివృద్ధిలో నిరంతరంగా పనిచేస్తూ కింది స్థాయి ఉద్యోగులతో పని చేయిస్తూ ముందుకెళ్తు మరిన్నీ అవార్డులను అందుకోవాలని అంకాక్షించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు, ఏరియా ఇంజనీరు సీతారామం, ప్రాజెక్టు ఇంజనీరు రఘురామ్, గని మేనేజర్ కొండెం జనార్ధన్ జనార్ధన్, ములుకుంట్ల తిరుపతి, తదితరులున్నారు.

## ఇన్కమ్ టాక్స్ నుండి పెన్షనర్స్ ను మినహాయించాలి

**రామడుగు ప్రభాతవార్త:**



కేంద్ర ప్రరభుత్వం ఇన్కమ్ టాక్స్ నుండి రిటైర్డు పెన్షనర్స్ ను మినహయించాలని కరీంనగర్ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్ర శ్యాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్దారులను ఆదాయ పన్ను నుండి మినహ యించాలని ఎంత కోరిన పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచితే కేంద్ర ప్రభుత్వం ఆదాయ పన్ను కట్టిస్తుందని కేంద్ర ప్రభుత్వ పెన్షన్దారులను మనస్థాపానికి గురి చేస్తుందని కర్రం శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు.

# 1 నుంచి 5 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు

## - తాటిపెల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయం
## - అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణానికి 10 కి.మీ దూరంలో తాటిపల్లి గ్రామం లోగల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరజిల్లుతోంది. సుమారు చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 39వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే బుధవారం 2023 ఫిబ్రవరి 01 నుంచి ఈనెల 05వ తేది వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 2వ తారీఖు గురువారం రోజున ఉ.10.15 ని.లకు శ్రీవారి కళ్యాణమహోత్సవం జరిపారు. 3న శుక్రవారం సామూహిక లలిత సహస్ర



నామవాలి పారాయణం, అఖండ భజన జరుపబడును. 4న శనివారం రోజున హోమం గోపాల కాలువలు ఒడిబియ్యం దీపోత్సవం, సాయంత్రం రథోత్సవం జరుపబడును. బలిహోరణ జరుపబడును. ఆదివారం అన్నదానం జరుగును. ఆదివారం బలిహోరణ, సాయంత్రం 5.00 గంటలకు సామూహిక శ్రీరామ రక్షా స్త్రోత్రం, వంసతోత్సవం, రాత్రి దీపాలంకరణ, అన్నదాన తదనంతరం రథోత్సవమ్, ఏకాంత సేవా కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు ఏటూరి ఆంజనేయ చార్య ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా పోచమ్మ తల్లి దీవించాలి

## - జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



**ముత్తారం, ప్రభాతవార్త:** పోచమ్మ తల్లి దీవెనలు మంథని నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని, వారు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ వేడుకున్నారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని గురువారం పోచమ్మ తల్లి మారు కొలుపు ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి తదితరులున్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా నిర్వీర్యం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలైన మండలానికి ఒక డిగ్రీ కాలేజీ, మండలానికి 30 పడకల ఆసుపత్రి, వేములవాడ రాజన్న దేవాలయానికి ఏటా వందకోట్లు, డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు పూర్తికాకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, పండిన పంటలు సమయానికి కొనకుండా రైతులను పెడుతున్న ఇబ్బందులు, అప్పర్, మిడ్ మానేరు సమస్యల పరిష్కారానికి ప్రజల్లోకి వెళ్లాలని రాజకీయ తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే



కటకం మృత్యుంజయం, జిల్లా ఇంచార్జి గంగాడి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రెడ్డబోయిన గోపి, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రజాప్రతినిధులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా మోర్చాల అధ్యక్షులు, జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మెయిన్ మాగ్జిన్ గదులను ప్రారంభించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి 5 విస్తరణలో భాగంగా అక్కడున్న మాగ్జిన్‌ను ఉప్పట్ల కేసారం వద్దకు మార్చి అక్కడ నూతనంగా మెయిన్ మాగ్జిన్‌ను రూ.9.5 కోట్ల వ్యయంతో నిర్మించగా, గురువారం ప్రారంభోత్సవ కార ్యక్రమాన్ని చేపట్టారు. జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరూ పూజా కార్యక్రమాలు నిర్వహించి, సంబంధిత అధికారులకు అందజేశారు. రీజియన్‌లోని అన్ని గనులకు బ్లాస్టింగ్ మెటిరియల్ ఇక్కడే భద్రపరిచి ఇక్కడి నుంచే అవసరాలకు అనుగుణంగా గనులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం స్టోర్స్ సజన్ మెహ్రా, ఇఇ స్టోర్స్ వరప్రసాద్ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు తదితరులున్నారు.

# ప్రమాదకరంగా మారిన రాచపల్లి-నాగంపేట వంతెన





మొదటి పేజీ తరువాయి...

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** రాజ్యాలు పోయిన రాజులు మారినా రాచపల్లి తలరాత మారలేదు అన్నది ప్రస్తుత సత్యం. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంకా అభివృద్ధికి నోచుకోని గ్రామం ఏదన్నా ఉందంటే అది రాచపల్లి గ్రామమే, దీనికి నిదర్శనం రాచపల్లి మీదుగా జమ్మికుంటకు వెళ్ళే రోడ్డు మార్గంలో రాచపల్లి-నాగంపేట వంతెన శిథిలావస్థకు చేరి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ కుంగిపోయిన వంతెన నుండి ప్రతి రోజు జమ్మికుంటకు వేలాది వాహనాలు వెళ్తూ వస్తూ వున్నా దీనిని పట్టించుకునే నాయకులే కరువయ్యారని గ్రామస్థులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన నుండి ముఖ్యంగా స్కూల్ బస్సులు, వ్యాన్‌లు వెళ్తుంటే వారికి ఎప్పుడు ఏమౌతుందో అన్న భయంతో వారు క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చే వరకు తల్లిదండ్రుల పడే భయం వర్ణనాతీతం. ముఖ్యంగా వర్షా కాలంలో ఈవంతెన మీదుగా విపరీత నీటి ప్రవాహంతో నీళ్ళు వెళ్తుంటే వంతెన దాటలేని పరిస్థితి. ఆ సందర్భాలలో రాచపల్లి గ్రామానికి రాకపోకలు స్థంభించి పోయి, జల దిగ్భందంలో గ్రామస్థులు నిత్యావసర సరుకులకు జమ్మికుంటకు వెళ్ళలేక నానా ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని, ఆటైంలో కనీసం పిల్లల పాల కొరకు పాల ప్యాకెట్లు తెచ్చుకుందామన్నా జమ్మికుంటకు వెళ్ళలేని దుస్థితి ఉందని గ్రామస్థులు తమ బాధను వ్యక్తం చేశారు.

# ఈ నెల 4న టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర మహాసభలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఈ నెల 4న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ తెలిపారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎలా ఉద్యమాన్ని రూపకల్పన చేసుకోవాలి, సింగరేణి పరిశ్రమలు ఏ విధంగా కాపాడుకోవాలనేటువంటి విషయాలపై అనేక నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. మహాసభలకు ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా సహకరించి, విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, తొట్ల రాయమల్లు, ఎం.కొమురయ్య, ఎంసి.బాబు, పి.మొండయ్య, సిహెచ్.అబేద్నేగో, కె.మొగిలి, లింగయ్య, రాజయ్య, డి.బుచ్చమ్మ, బి.పద్మ, కె.మల్లేశం తదితరులున్నారు.



## ఇకపై ప్రతీ రోజు 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా

# తప్పనిసరిగా సాధించాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యంత కీలకమైన చివరి మూడు నెలల కాలంలో గరిష్ట స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా జరుగుతుండటం సంతోషకరమని అన్నారు. ఉత్పత్తితోపాటు ఓవర్ బర్డెన్ వెలికి తీత కూడా 17లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఇదే స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణాను వర్షాకాలం ప్రారంభం వరకు కొనసాగించాలని, తద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరానికి 2023-24 నిర్దేశించుకున్న 750లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాకారం చేసుకోగలమని అన్నారు. రామగుండం 1, 2, 3 ఏరియాలలోని అన్ని గనులు గతం కన్నా మెరుగుదలతో ముందుకు పోవడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా సగటున రోజుకు 2.21లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నామని, ఇకపై అన్ని ఏరియాలలో గనులు కలిసి రోజుకు అదనంగా మరో 9వేల టన్నుల ఉత్పత్తిని సమకూర్చగలిగితే రోజు వారీ లక్ష్యాన్ని, తద్వారా వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమని, దీని కోసం ఏరియాల జిఎంలు, సంస్థ డైరెక్టర్లు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఅండ్ఎండితోపాటు డైరెక్టర్లు ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె.శ్రీనివాస్, జి.వెంకటేశ్వర రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, ఇడి కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్, కార్పొరేట్ జిఎంలు ఎం.సురేష్, సిహెచ్.నర్సింహా రావు, కె.సూర్య నారాయణ, ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ పాల్గొన్నారు.

# ఇండ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం అందించాలి

### - నేడు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ డివిజన్ కేంద్రంలో ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు ఇల్లులేని నిరుపేదలందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగుమంటి ఎల్లారెడ్డి తెలిపారు. గురువారం వేములవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములవాడలో చాలామంది నిరుపేదలు ఇల్లులేక



అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నారని, ఇల్లులేని నిరుపేదలందరికీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని బాధితులు అందరినీ కలుపుకొని ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఉన్న ఇల్లులేని నిరుపేదలందరూ శుక్రవారం జరిగే ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాకు రావాలని కోరారు. ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం అందించాలని, భూమిలేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లోలు ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్‌లో ఇల్లు ఇంటి స్థలాల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామంచ అశోక్, ముక్తికాంత అశోక్ పాల్గొన్నారు.

## అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు కార్యక్రమం

### - ఎంపీపీ పడిగెల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణ కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఎంపీపీ పడిగెల మానస అన్నారు. తంగళపల్లి మండలం చింతలఠాణాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడిగెల మానస గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అవసరమైన వారికి ప్రభుత్వమే ఉచితంగా కంటి అద్దాలు, అపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసరి ఉమ రాజు, ఎంపిటిసి నలువాల రేణుక, పడిగెల రాజు, నలువాల జలంధర్‌రెడ్డి, పీఎసిఎస్ మాజీ చైర్మన్ ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం సత్తయ్య, వార్డు సభ్యులు, వైద్య బృందం పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న మాజీ విప్ ఆరెపల్లి మోహన్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని గురువారం మాజీ విప్ ఆరెపల్లి మోహన్ దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేశారు.

## ఫిబ్రవరి 14న ఛలో హైదరాబాద్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



బీడీ కార్మికుల హక్కుల కోసం ఫిబ్రవరి 14న ఛలో హైదరాబాద్ కరపత్రాలను బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కార్మికులతో కలిసి మండల కేంద్రంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ధర్మేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బీడీ కార్మికుల బతుకులు మారుతాయని ఉద్యమ సమయంలో కేసీఆర్ అన్నారని కానీ స్వరాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను విడుదల చేయలేదని జీఎస్టీపై నిర్ణయం తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రంలో మాత్రం ఆ పన్నును వ్యతిరేకిస్తున్నామని చెప్తూ కార్మికులను మోసం చేస్తున్నారని, కోప్టా చట్టం, ఈపీఎఫ్‌వో ద్వారా జీఎస్ఆర్ 226(ఈ) 2015 పీఎఫ్ సర్వీస్ అండ్ క్యాంట్రిబ్యూటరీ సర్వీస్ అంటూ ఇరవై ఏళ్లు పనిచేసినా కార్మికులకు పెన్షన్ రాకుండా కార్మిక సంఘాలను సంప్రదించకుండానే జీవోలు జారీ చేశారని ఈఎస్ఐ సమస్యలు కార్మికులకు సంబంధించిన పలు సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం దృష్టికి మన కార్మిక సమస్యలను తీసుకపోవడానికి(బిఎంఎస్) భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 14న నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీడీ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని బిఎంఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్, చంద్రమౌళి, మచ్చ ప్రవీణ్, తడుక ప్రభాకర్, ముచ్చర్ల, నరేష్, కొంక రాజు, శ్రీనివాస్, నగేష్, సకినాల పద్మ, లత, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆదివరహా స్వామిని దర్శించుకున్న ఎసిపి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆది వరహా స్వామిని గురువారం పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మహేష్‌కు ఆలయ డైరెక్టర్లు దండె కనకరత్నం, కొలిపాక లక్ష్మిలు శాలువా కప్పి సన్మానించారు. ఆలయ వెంట కమాన్‌పూర్ ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, నాయకులు ముప్పిడి బాలక్రిష్ణ ఉన్నారు.

## డిపో మేనేజర్‌కు ఆత్మీయ వీడ్కోలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ భీమ్‌రెడ్డి ప్రమోషన్‌పై కరీంనగర్ డిప్యూటీ ఆర్‌ఎంగా వెళ్తున్న సందర్భంగా డిపోలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువారం ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో భీమ్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి రాజన్న చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది అధికారులు పిఆర్‌ఓకే ఎస్ యాదవ్, సిస్టం శ్రీనివాస్, ఆఫీస్ సూపరిండెంట్, నరహరి, ప్రభాకర్, అంజయ్య, సావనపల్లి, శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండరాయిని తొలగించరూ....

### - అభివృద్ధి కోసం పెంచిన చెట్లను తొలగించారు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ చీకోడు గ్రామాల మధ్య రోడ్డు వెడల్పులో భాగంగా హరిత హారంలో నాటిన మొక్కలు పెరిగి చెట్లుగా ఎదిగాక లక్షలు ఖర్చుపెట్టి నాటిన మొక్కలను అభివృద్ధి పేరిట పర్మిషన్ తీసుకుని మరీ చెట్లను తొలగించారు. కానీ అదే మార్గంలో అతి ప్రమాదకరమైన మూల మలుపు వద్ద రోడ్డుకు ఆనుకొని ఉన్న పెద్ద బండరాయిని తొలగించకపోవడంతో ప్రమాదాలకు నెలవుగా మారే అవకాశం ఉందని బండరాయిని తొలగించడానికి అయ్యే ఖర్చును చూసి అలాగే ఉంచితే భవిష్యత్తులో వాహనదారులు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజాధనం భూమిపాలు ప్రజలు ప్రమాదాల పాలు కావాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేస్తూ అభివృద్ధికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించినట్లుగానే భవిష్యత్తులో ప్రమాదాలకు కారణమయ్యే బండరాయినీ తొలగించాలని ఆ దారిగుండా నిత్యం ప్రయాణం చేసే వారితో పాటు ప్రజలు కోరుకుంటున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని గుండారం పంచాయతీ పరిధిలోని రాజాపూర్‌కు చెందిన గరిగంటి ఓదెలుకు మంజూరు అయిన 60వేల రూపాయల చెక్‌ను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు గురువారం బిఆర్ఎస్ కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రాజాపూర్‌లో లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, గుండారం గ్రామ అధ్యక్షుడు దండె కిషన్, నాయకులు రాచకొండ రవి, ఆకుల గట్టయ్య, బొంతల ఓదెలు, గొడిశెల స్వామి, దండె ప్రదీప్ తదితరులున్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఎమ్మార్వోకు వినతి

తంగళపల్లి, ప్రభాతవార్త :



బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచ రవిగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని కోరుతు తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రవిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 3500 కోట్లను పెండింగ్‌లో పెట్టి పేద ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులను బంగారు భవిష్యత్తుకు వారి ఉన్నత చదువులకు దూరం చేస్తుందన్నారు. దాదాపు 1200 మంది విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని ఇప్పుడు సొంత రాష్ట్రంలో విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్, మండల అధ్యక్షులు మట్ట నరేష్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు రుద్రవేణి సుజిత్ కుమార్, నాయకులు పొతార్ల వంశీ, పొతార్ల గణేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సెస్ ప్రాతినిధ్య సభ్యుల ఎన్నిక

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి గ్రామ సెస్ ప్రాతినిధ్య సభ్యులుగా భాశెట్టి భాస్కర్, మర్రి మల్లేశంలు ఎన్నికయ్యారు. గురువారం చందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సెస్ ప్రాతినిధ్య సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, గంగాధర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలానికి మరో గుర్తింపు

**- అగ్ని పథ్‌కు ఇద్దరు యువకుల ఎంపిక**

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండలానికి మరో గుర్తింపు లభించింది. మండలంలోని రామారావుపల్లికి చెందిన యువకుడు మేకల రాహుల్, ఉండెడకు చెందిన ఆవుల శ్రీధర్‌అగ్నిపథ్‌కు ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ ఇద్దరు యువకులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి దేశ సేవ చేయాలనే తలంపుతో నిత్యం శ్రమించారు. రన్నింగ్‌లో నిత్యం సాధన చేస్తూ ఆర్మీలో రిక్రూట్‌మెంట్ కావాలనే ఆశయాన్ని పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ పోటీల్లో పాల్గొని



అగ్నిపథ్‌కు ఎంపికయ్యారు. రామారావు పల్లెకు చెందిన రాహుల్ బసంతనగర్‌లో తన ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని, ఇంటర్, డిగ్రీ కరీంనగర్‌లో చేశారు. అలాగే ఉండెడకు చెందిన ఆవుల శ్రీధర్ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం డిగ్రీ డిస్టెన్స్‌లో చేస్తూ ఫైనల్ ఇయర్‌లో ఉన్నాడు. వ్యవసాయ కుటుంబాలకు చెందిన ఈ ఇద్దరు యువకులు దేశ సేవ చేయాలనేటువంటి ఆశయానికి కట్టుబడి ఆర్మీ రిక్రూట్‌మెంట్ అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణులై అగ్నిపథ్‌కు ఎంపిక అయ్యారు. ఈ నెలలో శ్రీధర్ సికింద్రబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ బోర్డులో రిపోర్టు చేయనున్నారు. రాహుల్ మహారాష్ట్ర నాసిక్‌లో రిపోర్ట్ చేయనున్నారు. అగ్నిపథ్‌కు ఎంపికైన శ్రీధర్‌ను గురువారం పాలకవర్గం ఘనంగా సన్మానించింది. సర్పంచ్ సుదగోని లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలక వర్గ సభ్యులు, ఇతర గ్రామస్తులు శ్రీధర్‌ను సన్మానించారు. గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చిన శ్రీధర్‌ను అభినందించారు.

## జిఎం చేతుల మీదుగా ట్యూషన్ ఫీజు రియంబర్స్‌మెంట్ చెక్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐఐటి హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ సిగ్నల్ ప్రాసెసింగ్ మొదటి సంవత్సరం చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఫోర్‌మెన్ ఎలక్ట్రికల్ పెందోట రాజేశ్వర చారీ కుమార్తె పెందోట అమూల్యకు సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ 12వేల రూపాయల ట్యూషన్ ఫీజు రియంబర్స్‌మెంట్ చెక్‌ను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, జిఎం ఆఫీస్ ఇన్‌చార్జి ప్రవీణ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ సలీం, జిఎం పిఎ రాజశేకర్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ పిఎ దేవాచారి తదితరులున్నారు.

## జీవితంలో విద్యార్థి దశ కీలకం

**- ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రతీ ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ అనేది ఎంతో కీలకమైందని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ మాట్లాడుతూ... విద్యార్థి దశలో కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చని, చెడు మార్గాలకు పోవద్దని అన్నారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాతృమూర్తి కీర్తిశేషులు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని చేపట్టాలని విద్యార్థులకు వారికి వినతి పత్రాన్ని అందజేయగా, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు బిఆర్ఎస్ నాయకులు విషయాన్ని తెలియజేయగా, స్పందించిన ఆయన సోమవారం నుంచి మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులకు జడ్పి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామగల్ల మధూకర్, హరిపురం సర్పంచ్ సంపత్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ లాయక్ అలీ, అధ్యాపక బృందం ఉన్నారు.

## బిఎస్పీ మండల అధ్యక్షురాలిగా బూత్కూరి కాంతా

రామడుగు ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షురాలిగా సీనియర్ నాయకురాలు బూత్కూరి కాంతను నియమిస్తూ చొప్పదండి అధ్యక్షులు మంకాళి తిరుపతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బూత్కూరి కాంతా మాట్లాడుతూ మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవిని కట్టబెట్టిన మంకాళి తిరుపతికి ఆమే కృతజ్ఞతలు తెలిపారు.

## నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు

**- ముత్తారం బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు నాగినేని**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ నుంచి బహుగుళ్ల గుట్ట దేవస్థానం వరకు రోడ్డు నిర్మాణంకై 2.5కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు సిఎం కెసిఆర్, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, కృషి చేసిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు మాజీ సింగ్ విండో డైరెక్టర్, ముత్తారం బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు నాగినేని జగదీశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 నవంబర్‌లో మచ్చుపేట బస్టాండ్ నుంచి బహుగుళ్ల దేవస్థానం వరకు సిసి రోడ్డు కావాలని తాను ప్రతిపాదన చేయగా, స్పందించి మంత్రి నిధులు మంజూరుకు సుముఖత వ్యక్తం చేశారని, తన ప్రతిపాదనకు మద్దతుగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ వినతి అందించగా మంత్రి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఇది ముత్తారం మండల ప్రజల విజయమని అన్నారు. సమావేశంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అమ్ము కుమార్ యాదవ్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంలో కేటీఆర్ వ్యక్తిగత సహాయకులు బండారి తిరుపతి మామ బొమ్మెన నారాయణ ఇటీవల మృతి చెందారు. కాగా వారి కుటుంబాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌లు శేఖర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముంజ శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, జలేందర్, శ్యామ్ తదితరులున్నారు.




## వైశ్యా కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఫిబ్రవరి 6న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్న సందర్భంగా వైశ్యా కార్పోరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు చిదురాల నగేష్‌గుప్తా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2018 ఎన్నికల మానిఫెస్టోలో ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చి వైశ్యా కార్పోరేషన్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టు కోవాలని అన్నారు. వైశ్యా కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినట్లయితే పేద ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ నిధులను సబ్సిడీపై అందించి వారిని ఆర్థికంగా ఆదుకున్నవారము అవుతామని, కావున సీఎం కేసిఆర్ చొరవచూపి సహకరించాలని ప్రాధేయపడుతున్నారు. అలాగే గ్రామాలలో కిరాణం షాపు నిర్వహించే వైశ్యులు నిత్యం పట్టణాలకు వెళ్ళి సామాన్లు తీసుకురావడం జరుగుతుంది కాబట్టి వారికి ప్రభుత్వం తరపున సబ్సిడీతో టూవీలర్ వెహికిల్స్‌ను అందించాలని కోరుతున్నారు.

## పురుగు, ఎరువు మందుల వినియోగంపై రైతులకు అవగాహన

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని పాతర్లపల్లి గ్రామంలోని వరి పొలాలను హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) సందర్శించారు. ఇందులో భాగంగా చాలా మంది రైతులు ఎరువులతో పాటుగా క్రిమి సంహారక మందులైన క్లోరోపైరిఫాస్ లాంటి మందులను పొలాలలో ఒకేసారి వెదజల్లడం జరుగుతుందని, దీని వలన పొలాలు చౌడుకు గురయ్యే అవకాశం ఉందని, అంతేకాకుండా దాని యొక్క పనితనం తగ్గి పోతుందన్నారు. రైతులందరూ పురుగు మందులను నిర్దేశించిన మోతాదులో పిచికారి చేయాలని, అలాగే గుళికలను ఎలాంటి ఎరువులలో కలపకుండా నేరుగా వరి పొలంలో వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, ఇతర రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కప్ పోటీలను ప్రారంభించిన ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కెసిఆర్ కప్ క్రికెట్ మ్యాచ్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. కాగా 3వ వార్డు, 13వ వార్డు మధ్య మ్యాచ్ జరుగగా, ముందుగా ఆయన టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ పోటీలను నిర్వహిస్తున్నారని అన్నారు. విజేతలకు 50వేల రూపాయల నగదు బహుమతి, రన్నర్ జట్టుకు 25వేల రూపాయల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

### -ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని రిక్షాకాలనీలోని మన ఊరు మనబడి ఉర్దూ మీడియం పాఠశాలను గురువారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చెస్తుందని అన్నారు. పాఠశాలల్లో మౌళిక వసతులతో పాటు ఆహ్లాదకరమైన వాతా వరణాన్ని కల్పించడంతో పాటు పాఠశాల తరగతి గదుల్లో అన్ని వసతులను కల్పించేందుకు మన బస్తి మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి విద్యకు అనేక నిధులు కేటాయిస్తు అభివృద్ధికి కృషిచేస్తుందని అన్నారు. విద్యతోనే మనిషి జీవి తంలో వెలుగు వస్తుందని, విద్య ఉంటేనే మనిషికి క్రమశిక్షణ ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ప్రాథమిక దశ నుండే విద్యపట్ల శ్రద్ధగా చదివించేలా తల్లిదండ్రులు చూడాలని అ న్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఎంఈఓ భిక్షపతి, పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు ఫహీమున్నిసా, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులను కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో జడ్పి చైర్మన్ కోవలక్ష్మి ఎమ్మెల్యే ఆత్రం సక్కులను విశ్రాంతి ఉద్యోగ సంఘం నాయకులు కలిసి వేరు వేరుగా వినతిపత్రులను అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కర్ణగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. దీనికి స్పందించిన ప్రజా ప్రతినిధులు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్యదర్శి బి. సదానందం,ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యాక్షులు సిరాజులహక్, పుల్లయ్య, శ్యామ్‌రావు దుర్గే, వెంకటేష్, సుభాష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన విద్యావాలంటీర్లు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను గురువారం ఎమ్మెల్యే నివాసంలో విద్యావాలంటీర్లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించి వేతనాల రాకపోవడంతో ఇటీవల ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసి వినతిపత్రం అందజేశామని ఈ విషయం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో చర్చించి మూడు నెలల వేతనాలు ఒక్కొరికి రూ. 36వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావాలంటీర్ల సంఘం అధ్యక్షులు కంబాల నరేందర్, కొలపురి రవి, రాచకొండ రాజు, సంతోష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గురువారం ఆదివాసీ పురోహిత్ ప్రధాన సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఉట్నూర్ డివిజన్ ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం అధ్యక్షుడు గెడం నీరంజన్, ప్రధాన కార్యదర్శిగా సోయం రాందాస్, నాయకులు మడావి విశ్వనథ్, గెడం జ్ఞానేశ్వర్, మరప రాజు వ్యవహరించారు. అధ్యక్షులుగా గెడం భారత్, ప్రధాన కార్యదర్శి సాగర్, గౌరవా అధ్యక్షులుగా ఉమేష్, కోశాధికారిగా రాజేందర్, ప్రచార కార్యదర్శిగా పృధ్వీరాజ్, సాంస్కృతిక కార్యదర్శిగా సాయి, సంయుక్త కార్యదర్శి సోయం మురహరి, ఉపాధ్యక్షులుగా పాండురంగ్, హనమంతు, రజనీకాంత్, జైరాం, ముకింద్, సభ్యులుగా రవీందర్, గణవంత్, లక్ష్మణ్, సురేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బాసర సరస్వతి అమ్మవారిని గురువారం రోజు నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్ వరుణ్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కలెక్టర్ వెంట రెవెన్యూశాఖ అధికారులు, పోలీసులు, ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ స్టడీ సెంటర్ కాగజ్‌నగర్‌లో ఎన్ఏఏసి అవగాహన సదస్సు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ స్టడీ సెంటర్ కాగజ్‌నగర్‌లో గురువారం ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసి) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధి, కళాశాల అభివృద్ధి కొరకు ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎన్ఏఏసి అక్రిడిటేషన్‌కు వెళ్తున్న సందర్భంగా విద్యార్థులకి యూజిసి వారు ఈ మెయిల్ ద్వారా పంపే స్టూడెంట్ సాటిస్ఫాక్షన్ సర్వే గురించి వివరించి ప్రతీ విధనఆర్థి ఆ మెయిల్‌కు జవాబు ఇవ్వడమే కాకుండా గ్రూప్‌లో స్క్రీన్‌షాట్ పోస్ట్ చేయవల్సిందిగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని ఆడ పీహెచ్‌సి వద్ద ఆశా వర్కర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా వేతనాలను రూ.26 వేలు నిర్ణయించి ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గతంలో నిర్వహించి లెప్రసి, కంటి వెలుగు సర్వేలకు డబ్బులు ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ ఏఎన్ఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఈనెల 8న మున్నూరు కాపు సంఘం జిల్లా అడహాక్ కమిటి ఎన్నిక

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని భట్టుపల్లి చౌరస్తాలో గల మున్నూరుకాపు సంఘం భవనంలో ఈనెల 8వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు మున్నూరుకాపు సంఘం జిల్లా అడహాక్ కమిటి ఎన్నిక నిర్వహించనున్నట్లు మున్నూరుకాపు సంఘం నాయకుడు గజ్జల లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం అభివృద్ధి, గ్రామ, మండల,పట్టణ జిల్లా కమిటిల ఏర్పాటులపై చర్చించడం జరుగుతుందని కావున కుమ్రం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో మున్నూరు కాపు కులస్థులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డిపో మేనేజర్‌కు ఆత్మీయ వీడ్కోలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ భీమ్‌రెడ్డి ప్రమోషన్‌పై కరీంనగర్ డిప్యూటీ ఆర్ఎంగా వెళ్తున్న సందర్భంగా డిపోలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువారం ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో భీమ్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి రాజన్న చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బం ది అధికారులు పిఆ ర్‌టికే ఎస్ యాదవ్, సిస్టం శ్రీనివాస్, ఆఫీస్ సూప రిండెంట్, నరహరి, ప్రభాకర్, అంజయ్య, సావ నపల్లి, శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది పాల్గొ న్నారు.



# విద్యను సానపెట్టేందుకే ఫైరింగ్ ప్రాక్టీసు

## - జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా పోలీసులందరికీ ఆయుధాలతో టార్గెట్‌పై ఫైరింగ్ ప్రాక్టీస్, పోలీసులకు శిక్షణ సమయంలో నేర్చుకున్న అన్ని మెలకువలకు సదా గుర్తు పెట్టుకోవడానికి ప్రతి యేటా టార్గెట్‌పై ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామ శివారులో ఉన్న ఫైరింగ్ రేంజ్ గుట్టపై పిస్టల్ ఆయుధంతో టార్గెట్‌పై పరీక్షలు చేసి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ వివిధ రకాల ఆయుధాలతో టార్గెట్ పై ఫైరింగ్ ప్రాక్టీసు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వజ్ర వాహనంతో టీయర్ గ్యాస్ స్టిల్స్‌ను ప్రయోగించు విధానాన్ని పరి శీలించారు. ఈ శిక్షణ కార్య క్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ వి ఉమేందర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## - కలెక్టర్ రాహుల్ రాజ్



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

అందత్వ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో నడుస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్లతో మాట్లాడి కంటి వెలుగు శిబిరం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంద రోజులు జరిగే ఈ కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో వాడలల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ఓ నరేందర్, అడిషనల్ డీఎంహెచ్ఓ విజయ్‌కుమార్, ఎంపీడీఓ పుష్పలత, స్థానిక సర్పంచ్ కొరెంగ గాంధారి, ఈఓ సంజీవ్ రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



**నేరడిగొండ, ప్రభాతవార్త:**

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని శంకరపూర్ యువకులు రోల్‌మామవడ గురుసాహెబ్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్‌ను జడ్పీటీసీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాల గ్రామీణ ప్రాంతంలో మంచి క్రీడాకారులను వెలికితీయడంలో తోడ్పడుతాయని అన్నారు. యువకులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కిష్టపూర్ సర్పంచ్ గీత కిరణ్, ఉప సర్పంచ్ మదన్, కైలాస్‌సెట్, చందర్‌సింగ్, ప్రతాప్ నాయక్, డీజే మేనేజ్మెంట్ రమేశ్, రాంచందర్ రాంసింగ్, రవి, అజయ్, రమేశ్, దినేష్, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశకార్యకర్తల ధర్నా

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాల సమస్యలను చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆశా యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని పీహెచ్‌సీల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఖుర్షీద్‌నగర్ పీహెచ్‌సీ ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. సుజాత, నాయకులు లక్ష్మీ, పుష్ప, స్వప్న, సంగీత, అర్చన, దీక్ష పాల్గొన్నారు.

## నాగోబా దేవతను దర్శించుకున్న కలెక్టర్

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన నాగోబా దేవతను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దర్శించుకన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెస్రం వంశీయులు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, నాగోబా చిత్రపటానికి బహుకరించారు. ఈకార్యక్రమంలో నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకటరావు, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, సర్పంచ్ రేణుక నాగనాథ్, జడ్పీటీసీ అర్క పుష్పలత, ఈఓ రాజమౌళి, ఆదివాసీ సంఘం పెద్దలు సిడాం భీంరావు, అర్క ఖమ్ము, తహసీల్దార్ సోము పాల్గొన్నారు.

## బహ్మోత్సవాల కరపత్రాల విడుదల

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 10,11,12 తేదీలలో జాతరను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి కుటుంబ సమేతంగా రావాలని, దీనికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, వెంకన్న, గంగాధర్, భూమన్న, కృష్ణయ్య, బాలాజీలు పాల్గొన్నారు.

## సీఓఈ సెట్-2023 ఈ నెల 4 వరకు పొడగింపు

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

విద్యార్థుల తల్లితండ్రుల కోరిక మేరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) సీఓఈ సెట్-2023 చివరి తేదిని ఈ నెల 4 వరకు పొడగించడం జరిగింది. కావున ఇట్టి అవకాశన్ని వినియోగించుకోగలరని బెల్లంపల్లి ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలియజేశారు.

ఆదిలాబాద్ వార్త

## మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని టీపీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మెస్రం రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బురిడీ బాబాలు మంత్రాలు తంత్రాల ఉన్నాయని, అమాయక ప్రజలను నమ్మించి, మన ఆలోచన విధానాన్ని తప్పు బట్టే ప్రయత్నం చేస్తారని పేర్కొన్నారు. ఈక్రమంలో తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉయిక విష్ణు, టీఏజీఎస్ మండల అధ్యక్షుడు పెందూర్ కృష్ణ, ఉపాధ్యక్షులు కోట్నాక్ చందు పాల్గొన్నారు.

## టీఏవీఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



ఈనెల 5,6 తేదీలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్, ఎన్టీఆర్ చౌక్ వద్ద తలపెట్టిన తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర 2వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెస్రం రాజు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉయిక విష్ణు, టీఏజీఎస్ మండల అధ్యక్షుడు పెందూర్ కృష్ణ, ఉపాధ్యక్షులు కోట్నాక్ చందు తదితరులు పాల్గొన్నారు.

## 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను ఈనెల 15న ఒకే రోజు దేశం మొత్తంలో జరుపుకోవాలని గిరిజన లంబాడీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాయన మాట్లాడారు. ఈనెల 15న ప్రభుత్వం సెలవు ప్రకటించాలన్నారు. ఈనెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి రాథోడ్ సుధాకర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వసంత్‌రావు, జాదవ్ ఆడే సునీల్, జాదవ్ గణపతి పాల్గొన్నారు.

# సమిష్టిగా కృషి చేసి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచుదాం

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:



జిల్లాను అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, రెవెన్యూ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టి పురోగతిలో ఉన్న పనులను 100 శాతం పూర్తి చేసే విధంగా దృష్టి సారించాలని, కష్టపడి పని చేసి లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలుకు అధికార యంత్రాంగం సమన్వయంతో అందరి సహకారంతో పని చేయాలని, నిర్దేశిత లక్ష్యాల సాధనలో తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజిల ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహించాలని, జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం క్రింద చేపట్టిన పనులను పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన మన ఊరు- మన బడి కార్యక్రమం మొదటి విడతలో జిల్లాలో ఎంపికైనా 248 పాఠశాలలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 36 పాఠశాలలను ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని, 22 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, అన్ని పనులు పూర్తి చేసిన పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ పరిధిలో జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల కంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 27 గ్రామీణ ప్రాంతాలలో, 13 పట్టణ ప్రాంతాలలో, కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి 18సం॥లు వయస్సు నిండిన వారందరికి పరీక్షలు నిర్వహించి మందులు, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశన్ని జిల్లాలోని ప్రజలందరు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో యాసంగిలో 79 వేల 800 ఎకరాలలో సాగుతో పాటు వానాకాలంలో సైతం వరిసాగు చేయడం జరుగుతందని అర్హులైన రైతులందరికి రైతుబంధు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు చేసి రైసిల్లులకు అనంతరం అక్కడి నుండి భారత ఆహార సంస్థకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో పశువులలో కృత్రిమ గర్భధారణ పద్ధతి ద్వారా పాడి రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఇదే క్రమంలో పశువుల సంక్షేమం కోసం టీకాలు, మందుల పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 311 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమం ద్వారా గ్రామాలలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రభుత్వ స్థలాలో మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కొరకు కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, అభివృద్ధి పనులను ప్రాధాన్యతను బట్టి పనులు నాణ్యతతోవేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పనులలో ఆయా శాఖలకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన పనుల వివరాలు, పురోగతిపై పూర్తి స్థాయి నివేదిక తయారు చేసి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట మండలంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పర్యటన

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కాసిపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గత్రావుపల్లి గ్రామంలో 7 లక్షల 60 వేల రూపాయలతో నూతనంగా నిర్మించు హెల్త్ సబ్ సెంటర్ భవనం శంకుస్థాపన, సోనపూర్ గ్రామపంచాయతీలోని బాదుగూడలో 5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించు సీసీ రోడ్డు పనులు, గత్రావుపల్లి నుండి సోనాపూర్ గ్రామనికి వెళ్లే వంతేన పరిశీలన, రొట్టేపల్లి గ్రామంలో పంప్ హౌస్ వద్ద కొమురం భీమ్ విగ్రహ ప్రతిష్టాపన పల్లంగూడ గ్రామంలో మన ఊరు-మన బడి, మన బస్తి-మన బడి కార్యక్రమంలో భాగంగా 23 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభం, మండలానికి చెందిన 58 మంది లబ్దిదారులకు 58,06,728 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచులు, ఉపసర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ లబ్దిదారుల నమోదు శిబిరం

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఆయుష్మాన్ భారత్ లబ్దిదారుల నమోదు శిబిరాన్ని బిజేపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ప్రారంభించారు. గురువారం శిబిరంలో పేర్లు నమోదు చేసి కార్యక్రమంలో బిజేపి జిల్లా ఉపాధ్యక్షుడు జి.వి. ఆనంద కృష్ణ, బిజేపి స్థానిక నాయకులు రమేష్, కొంతం మహేందర్, అంబాల సాగర్, చింత కింది రవి, తదితరులు పాల్గొన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నాగర్జున కాలనీ మహిళలు మహేశ్వరి, తిరుమల, విద్యా రాణి, కళావతి, లక్ష్మీలు బిజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ సమక్షంలో బిజేపి పార్టీలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రాజన్నను దర్శించుకున్న మాజీ విప్ ఆరెపల్లి మోహన్

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని గురువారం మాజీ విప్ ఆరెపల్లి మోహన్ దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదం అందజేశారు.



# మంచిర్యాల వార్త

## వాధ్యుల నిర్ధారణ నివారణ చర్యలపై జోనల్ వర్క్ షాప్

నస్పూర్, ప్రభాతవార్త



గనులలో పనిచేస్తున్న ఉద్యోగులకు వచ్చే ఊపిరితిత్తులకు (న్యుమోకోనియోసిస్) సంబంధించిన వ్యాధుల నిర్ధారణ, నివారణ చర్యలపై మొదటి జోనల్ వర్క్ షాప్ సిసిసి సంగరేణి గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. గురువారం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టి (మెడికల్) నాగపూర్ డాక్టర్ కౌశిక్ సర్కార్, డైరెక్టర్ ఆఫ్ జాన్ జార్జి, శ్రీరాంపూర్ జియం సంజీవరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా ఉన్న డాక్టర్లు అందరూ ఈ వర్క్ షాప్ ద్వారా తమ మేధాశక్తిని పెంపొందించుకొని ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను పోషించాలని కోరారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల పరిరక్షణలో వైద్యుల సేవలను ఉపయోగించుకోవడంలో ముందుటారని ఉద్యోగులను రక్షించడంలో కూడా సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. వ్యాధుల నిర్ధారణ నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టి జియం జాన్ ఆనంద్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ ఉష, డాక్టర్ పద్మజ, డాక్టర్ శౌరి, వెస్టన్ కోల్ ఫీల్డ్ నుంచి నలుగురు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా నాయకులు

మంచిర్యాల, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బదావత్ సంతోష్‌ను ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఫిబ్రవరి 3వ, 4వ తేదీలలో శ్రీ ఉషోదయ పాఠశాలలో ట్రస్మా జిల్లా స్థాయి గేమ్స్ నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి మా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను అభినందిచాలని మర్యాద పూర్వకంగా కలిసి పిలవడానికి వచ్చామని ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్దన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సురభి శరత్ కుమార్, జిల్లా బాధ్యులు వై.బాలాజి, గోపతి సత్తయ్య, ఉదారి చంద్ర మోహన్ గౌడ్, పెంచాల శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్ పాషా, సి.హెచ్. విక్రమ్ రావు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

రుద్రంగి, ప్రభాతవార్త :

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాజన్న సిరిసిల్ల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రుద్రంగి మండలం దెగావత్ తండా గ్రామానికి చెందిన గుగులోతు నరేష్ నాయక్‌ను బిఆర్ఎస్ రుద్రంగి మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, వైస్ ఎంపీపీ భూమన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మానాలలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# మన ఊరు-మనబడి, మన ఊరు-మనబస్తీపై కలెక్టర్ రివ్యూ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఎంవోఎంబి పనులపై డిఈవో, ఎంఈవో, వివిధ ఏజెన్సీలకు సంబంధించిన ఈఈ, డిఈ,ఏఈఈలతో గురు వారం రోజున కలెక్టర్ సమీక్షించారు. 30 లక్షలలోపు ఉన్న పనులన్నీ నెలరోజుల్లో పూర్తిచేయాలని ఈఈలను ఆదేశించారు. అదే విధంగా పనుల నాణ్యతలో రాజీ పడవద్దని ఏఈలకు సూచించారు. పనులు జరిగిన వెంటనే వాటిని ఎంబి రికార్డు చేయాలని, ప్రతీ మండలంలోని మోడల్ పాఠశాలల్లో కిచెన్



గార్డెన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. పూర్తిగా పనులు అయిపోయిన పాఠశాలల్లో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటాలని, గ్రౌండ్‌ను చదును చేసి అందంగా తీర్చిదిద్దాలని, పాఠశాల ప్రహారీగోడలపై ఆర్టిస్టులతో రంగు రంగుల ఆకర్షణీయమైన బొమ్మలు వేయించాలని తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పిల్లల్లో పరీక్షలంటే భయం పోయేలా విద్యార్థులను ప్రోత్సహించాలని, మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని డిఈవోకి కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని హావర్గ, కల్లూరు, ఓవైసీ నగర్ పాఠశాలలను, కంటి వెలుగు శిభిరాలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి గురువారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించాలని, నాణ్యమైన ప్రమాణాలు పాటించి పాఠశాలల నిర్మాణం చేపట్టాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా కల్లూర్ ఉన్నత పాఠశాలలోని మరమ్మత్తు నిర్మాణం పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న క్లాస్‌రూమ్‌లోకి వెళ్లి పరిశీలించి తరగతి గదిలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో విద్యార్థుల హాజరుశాతం ఎందుకు తక్కువగా ఉందని గణిత ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకుని, అధ్యా పకుడిగా మారి గణితంలోని బేసిక్ ఫార్ములా ఇచ్చి దాని గురించి విద్యార్థులను అడగగా ఒక్కరూ కూడా చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస బేసిక్స్ కూడా రావడం లేదు, ఏం చెబుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. 10వ తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, స్కూల్‌కి ఎంతమంది హాజరవుతున్నారు, వాటి వివరాలు సమర్పి ం చాలని,అలాగే కంట్రోల్ రూమ్ నుంచి మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. లోకేశ్వరం మండలంలో కంటి వెలుగు శిభిరాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈవో రవీంధర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా మాజీ జిల్లా చైర్‌పర్సన్ కాటెపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌కె కన్వెన్షన్ హాల్ నందు పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. నిర్మల్ నియోజకవర్గంలో సమస్యలపై ఎప్పటికప్పుడు బీజేపీ స్పందిస్తుందని, బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గెలిసే సీట్లలో నిర్మల్ మొదటిస్థానంలో ఉందని అన్నారు. కార్యకర్తలందరూ బూత్‌స్థాయిలో గ్రామాల్లో పర్యటించి సమస్యలపై పోరాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళీధర్, అసెంబ్లీ ఫుల్‌టైమర్ అఖిలేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జైనూర్,ప్రభాతవార్త :

అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగులు అన్నారు. గురువారం అంగన్‌వాడీ ఉద్యోగులు సీడిపిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఐసీడీఎస్ ఆధ్వరనంయలో పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం అందక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే వేతనం పెంచాలని, పదవి వివరణమ పొందిన వారిన పెన్షన్ అందించాలని, ఉద్యోగానికై ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకి పక్షంలో మార్చి 1వ తేది నుండి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## పోటీ ప్రపంచంలో ఆంగ్ల నైపుణ్యాలను పెంచుకోవాలి

**- జిల్లా విద్యాధికారి రవీంధర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఆంగ్ల నైపుణ్యాలను పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీంధర్‌రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలో సోమవార్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంగ్లభాష జిల్లాస్తాయి పోటీలను ఆయన ప్రారంభించారు. జిల్లాలోని 19 మండలాలకు చెందిన 76 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లభాషపై ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. స్టోరీ టెల్లింగ్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు లింగాపూర్ పాఠశాలకు చెందిన ప్రవళిక ప్రథమస్థానం సంపాదించగా , మామడ పాఠశాలకు చెందిన దుర్గాప్రసాద్ ద్వితీయ స్థానం, లింగాపూర్ పాఠశాలకు చెందిన ప్రసన్న, పెంబి పాఠశాలకు చెందిన సాజిదా కౌసర్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రవికుమార్, శంకర్, వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అఖిలేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు కడార్ల రవీంద్ర, ప్రధాన కార్యదర్శి భూమన్న యాదవ్, అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి రతన్ కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ బృందం ప్రతిభ అభిందనీయం

జైనూర్,ప్రభాతవార్త :

పద్మశ్రీ కనకరాజు బృందం ప్రతిభ కొనియాడదగినది నని ఐటీడిఏ పీవో వరుణ్‌రెడ్డి అన్నారు. గురువారం కార్యాలయంలో కనకరాజు బృంద సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సౌత్‌జోన్, నార్త్‌జోన్ స్థాయి లలో మంచి ప్రతిభ కనబరిచి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను దేశ ప్రజల ముందు ఉంచిన బృందాన్ని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ కనకరాజు , సర్పంచ్ కనక ప్రతిభ, టీం లీడర్ సుదర్శన్, నాయకులు ఉన్నారు.



# నిర్మల్ వార్త

## ముజ్గి మల్లన్నకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి అల్లోల

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ నియోజకవర్గంలోని ముజ్గి గ్రామంలో ముజ్గి మల్లన్న పల్లకి గురువారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నివాసానికి చేరుకోవడం జరిగింది. మంత్రి దంపతులు ముజ్గి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రూ.40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అతి త్వరలోనే టెండర్లు వేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## వ్యక్తి అదృశ్యంపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

నిర్మల్, ప్రభాతవార్త :



దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన తోకల గంగాధర్ తండ్రి గంగారాం గురువారం రోజు ఫిబ్రవరి 1వ తేది ఉదయం సముందర్‌పెల్లి గ్రామ శివారులో గల ఎస్‌ఆర్‌ఎస్‌పిలో చేపలు పట్టడానికి బండి నంబర్ ఏపి01 సి0275 బయలుదేరాడు. కానీ సాయంత్రం వరకు ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భార్య తోకల లక్ష్మి పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేశారకు. ఏఎస్సై భీంరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## లేగదూడను చంపి తినేసిన చిరుత

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని న్యూలోలం గ్రామ నివాసి అయిన మోహన్ అనే రైతుకు సంబంధించిన లేగదూడను చిరుత చంపి తినివేసిన ఘటన న్యూలోలంలో చోటుచేసుకుంది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ సవిత కృష్ణను తెలియజేయగా అటవీశాఖ అధికారులను పిలిపించి పరిశీలించగా అటవీశాఖ అధికారిని వెన్నెల చిరుత ఈ లేగదూడను చంపి తినేసిందని డిఎఫ్‌వో వెన్నెల తెలియజేశారు.

# బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన గంగుల కమలాకర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గం స్థాయి నూతన క్యాలెండర్ ను గురువారం బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. అదే విధంగా ఎంపి, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, బిసి కమీషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావుతో కలిసి తులసి లక్ష్మి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల, ఆర్. కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... బిసిలు సమాజంలో అన్ని రంగాలలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగ పరంగా ముందంజలో ఉండాలన్నారు. బిసిలంతా సంఘటితంగా ఉండి తమ హక్కులను సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంగుటూరి రాజ్‌కుమార్, రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు శ్రీనివాస్,



పట్టణ అధ్యక్షులు ముద్రగడ నవీన్ కుమార్, జిల్లా నాయకులు కొలిపాక శ్రీనివాస్, డివిజన్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కృష్ణ, తులసీ లక్ష్మణమూర్తి, పంతాటి రవీందర్, ఏబూసి ఓదెలు, తాళ్ళపల్లి కుమారస్వామి, కొమ్మురాజు తదితరులు ఉన్నారు.

## ఓసిపి 5లో విశ్రాంతి భవనంను ప్రారంభించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌లో కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసి విశ్రాంతి భవనాన్ని గురువారం జిఎం కల్వల నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి 5లో కార్మికుల సౌకర్యార్థం ఈ విశ్రాంతి భవనం ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో ల్యాంప్ రూంగా ఉన్నటువంటి ఈ భవనాన్ని ఆధునీకరించి సుమారు 15లక్షల వ్యయంతో అతి తక్కువ సమయంలో విశ్రాంతి భవనంగా ఏరా ్పటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గంద్ర దామోదర్ రావు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం సివిల్ నవీన్, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, జిడికె ఓసిపి 5 ప్రాజెక్ట్ మెనేజర్ గోవింద రావు, గని మెనేజర్ అనిల్ గబాలే, ఫిట్ సెక్రటరీ నేరెళ్ల సదయ్య, జిఎం కమిటీ మెంబర్ మంద రమేష్, జనగామ శ్రీనివాస్, పర్సనల్ మెనేజర్ సలీం, సీనియర్ పీవో బంగారు సారంగ పాణి తదితరులున్నారు.



## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**
**- ప్రతిరోజు అభివృద్ధి పనులు సంబంధిత అధికారులు పరిశీలించాలి**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా ఫోర్ట్ హైస్కూల్,న్యూ హై స్కూల్,బీట్ బజార్,ఖాజీ పుర,ధరూర్ క్యాంప్ స్కూల్‌లలో రూ.2.93 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో రూ.10 కోట్లతో పాఠశాలల అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేసుకున్నామని,పట్టణంలో నర్సింగ్ కాలేజి రూ.20 కోట్లు,పొలాస వ్యవసాయ కళాశాలకు రూ.20 కోట్లు,మెడికల్ కాలేజి మంజూరు,జగిత్యాల నుండి చల్‌గల్





4 లైన్ల రోడ్డు మంజూరు చేసుకున్నామని అన్నారు.ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని,విద్యార్థుల కోరిక మేరకు ప్రిన్సిపల్,ఎస్ఎంసి చైర్మన్ కలిసి ఆంగ్లమాధ్యమం బోధన తరగతులు ప్రారంభించవచ్చు.12 రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.తెలుగుకు ప్రాచీన భాషా తీసుకురావడంతో ముఖ్యమంత్రి కెసిఆర్,ఎమ్మెల్సీ కవిత కృషి చాలా కీలకమన్నారు.నూతన పాఠ్యపుస్తకాలలో తెలుగు,ఆంగ్లంలో ముద్రించడం ద్వారా పిల్లలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కౌన్సిలర్‌లు పంబల రామ్ కుమార్, వొద్ది శ్రీలతరామ్మోహన్‌రావు, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మూజాహిద్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,రామాలయం చైర్మన్ బ్రహ్మండ బేరి నరేష్, ఇరిగేషన్ ఈఈ ఎచ్ అధ్యాపకులు, ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల పూర్వ విద్యార్థులు, కౌన్సిలర్‌లు, నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లైనా మూలవాగు పై వంతెనలు నిర్మించరా..?

**- మొద్దు నిద్ర వహిస్తున్న అధికారులు, పాలకులు**
**- మరో ఆరు నెలలైతే వర్షాలతో రాకపోకలు ఇబ్బందులు**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** మూలవాగు పై మూడేళ్ల క్రితం వంతెనలు కొట్టుకుపోయిన నిర్మాణం పనులు చేపట్టడం లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆరోపించారు.గురువారం కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలోని పెంటివాగు వద్ద కొట్టుకుపోయిన వంతెనను ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన వంతెన స్థానంలో ఇప్పటికి కొత్త వంతెనలు నిర్మించడంలో పాలకులు,అధికారులు మొద్దు నిద్ర వహిస్తున్నారని ఆరోపించారు. మరో ఆరు మాసాలు అయితే చాలు తిరిగి వానలు కురుస్తాయని, వాహనాల రాకపోకలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు.తాత్కాలికంగా వంతెనలు నిర్మించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఒకసారి రూ.18 కోట్లు మంజూరైనట్లు, మరోసారి రూ.16 కోట్లు మంజూరైనట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మండల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే వంతెన నిర్మాణాలు చేపట్టాలాని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతమన్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణి, బైరగోని నందయ్య, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నాగండ్ల భూమేష్, నేవూరి రత్నాకర్, ఎక్కల్‌దేవి శ్రీనివాస్, వైకుంఠం, వేణు,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జడ్జిని కలిసిన జిల్లా ఎస్పి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కమ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటి ప్రేమలతను గురువారం కోర్ట్ ప్రాంగణలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందేశారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేయాలని ఎస్పికి సూచించారు.

## నూతన కలెక్టర్‌కు కలిసిన కమీషనర్



**కోరుట్ల, ప్రభాతవార్త:** జగిత్యాల జిలా ్ల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ యాస్మిన్ భాషను మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక అధికారి వీబీ.శ్రీనివాస్‌రావులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదాని కంపెనీలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి

**- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆదాని కంపెనీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత డిమాండ్ చేశారు. గురువారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత సహచర తెలంగాణ ఎంపీలతో కలిసి దాని కంపెనీలో జరిగిన కార్పొరేట్ అవినీతిపై హిండెన్ బర్గ్ రిపోర్టు విడుదల చేసినప్పటికీ జరిగిన అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కంపెనీలో జరిగిన అవినీతిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా, ఎలాంటి దర్యాప్తు ఆదేశించకపోవడంపై తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్పీకర్ పోడియం చుట్టు ముట్టి ఆదాని కంపెనీలో జరిగిన అవినీతిపై చర్చ జరపాలని నినాదాలు చేశారు. అలాగే ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని తెలంగాణకు సంబంధించి పలు ప్రాజెక్ట్‌లను కేటాయించకుండా మళ్లీ పెండింగ్‌లో పెట్టడం చాలా బాధాకరమని, ఈ బడ్జెట్‌లో కూడా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ఊసే లేదని, కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్‌లను తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై తీవ్రమైన వివక్షతను చూపుతోందని, ఈ వివక్షతపై పార్లమెంట్ సాక్షిగా నిరసనలు వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుతామని అన్నారు.

